TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

గురువారం ఫిబ్రవరి 26, 2026 | సంపుటి :01 | సంచిక :39 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## ఇజ్రాయిల్ పర్యటనకు బయలుదేరిన ప్రధాని

### రెండ్రోజుల పాటు పర్యటించనున్న మోడీ




భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉదయం ఇజ్రాయెల్‌కు బయల్దేరి వెళ్లారు. ఎయిర్‌పోర్ట్‌లో మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన సతీమణి సారా స్వాగతం పలుకనున్నారు. ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికేందుకు యావత్ ఇజ్రాయెల్ సన్నద్ధమైంది. ప్రధాని మోదీ రాకను ప్రకటిస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. మోదీని తన స్నేహితుడిగా అభివర్ణించారు. ఈ రెండు రోజుల్లో ప్రధాని మోదీ అనేక ముఖ్యమైన రక్షణ, వ్యూహాత్మక అంశాలపై చర్చిస్తారు. తన పర్యటనలో మొదటి రోజు(బుధవారం) మోదీ.. నెతన్యాహుతో ప్రైవేట్ విందులో పాల్గొంటారు. అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇరుదేశాల స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌నకు మోదీ పర్యటన ముందడుగుగా నిలుస్తుందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ



తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.

## ప్రభుత్వ ఖాజానాకు రూ.43 కోట్ల నష్టం.. ఇద్దరి అరెస్ట్




నల్గొండ: ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన ఇద్దరు నిందితులను నల్గొండ పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఎస్సీఎస్సీఎల్) నల్గొండ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఎస్‌డీపీవో కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు విచారణ చేపట్టి,

2లో..

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి..

### వేగవంతమైన సేవలు అందిస్తాం: పొంగులేటి



హైదరాబాద్: ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండో విడతలో.. శిథిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని చెప్పారు.

2లో..

## హెరిటేజ్‌కు విఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం



### జగన్ చేసే ఆరోపణలకు సమాధానం చెప్పాలా బొత్స దృష్టిలో గజదొంగ అంటే జగనా మీడియా చాట్‌లో లోకేశ్

బాబాయ్‌ని చంపి కత్తి తమ చేతిలో పెట్టినట్లే.. వీఎస్ఆర్ ఏవియేషన్ విషయంలో వైకాపా ఆరోపణలు ఉన్నాయని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మీడియా ప్రతినిధులతో మంత్రి లోకేశ్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. హెరిటేజ్‌కు.. వీఎస్ఆర్ ఏవియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. హెరిటేజ్ ఫిన్ లీస్ అనేది 1996లో స్థాపించిన సంస్థ. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద వీఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుంది. ఆరోజు మేము అధికారంలోకి వస్తామని, మా ఎంపీ ఏవియేషన్ మంత్రి అవుతారని కలగన్నామా? అజిత్ పవార్ వీఎస్ఆర్ ఫ్లైట్ ఎక్కుతారని.. అది ప్రమాదానికి గురవుతుందని ఊహించామా?. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకు నేను ఎందుకు సమాధానం చెప్పాలి?

2లో..

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు



2లో..

## రాష్ట్ర చరిత్రలోనే ఆదర్శ కాలనీ



ఇందిరమ్మ ఆదర్శ కాలనీని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

రాష్ట్ర చరిత్రలో ఒక పురపాలక సంఘంలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు పంచేందుకు సిద్ధం చేయడం ఇదే ప్రథమమని, ఇది రాష్ట్రంలోనే ఆదర్శ ఇందిరమ్మ ఇళ్ల కాలనీ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఇందిరమ్మ ఆదర్శ కాలనీ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.

## రాష్ట్రంలో 26 మంది ఆర్డీవోల బదిలీ




అమరావతి: రాష్ట్రంలో 26 మంది ఆర్డీవోలు బదిలీ అయ్యారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టులో దాఖలైన రిట్ అప్పీల్ తీర్పును అనుసరించి బదిలీ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి పోస్టింగ్‌ల కోసం జీఏడీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- పసిపాప కుటుంబానికి కెటిఆర్ పరామర్శ



2లో..

## నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త.. భక్తులకు తితిదే సూచన



2లో..

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైఎస్ జగన్



వైసిపి అధినేత వైఎస్ జగన్ రెండో రోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 10.30 గంటలకు వేంపల్లి మండలం నందిపల్లి నందీశ్వర ఆలయాన్ని వైఎస్ జగన్ సందర్శించారు. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమంలో జగన్ పాల్గొన్నారు.

2లో..

## ఏపీలో 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు



అమరావతి: గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లపై ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు పంపిణీ చేయనుంది.

2లో..

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 26, 2026

# సంపాదకీయం

## భారత్‌కు భాగవత్ దిశా నిర్దేశమేమిటి?

'మనం ప్రతి ఒక్కరినీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా అంగీకరించాలి' (సర్వేషాం అవిరోధేనా) అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ ఒక సందర్భంలో చెప్పారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా ఆయన దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పర్యటిస్తూ పలు సభల్లో ప్రసంగిస్తున్నారు. అనేక వర్గాల వారితో సమావేశమై సంభాషణలు జరుపుతున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమంటే ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించినవారు, ఆ సంస్థపై ఏ అభిప్రాయం లేని తటస్థులతో పాటు రకరకాల వర్గాల్లో దూరి తమ ఉనికిని చాటుకునే మహానుభావులు సైతం మోహన్ భాగవత్ సమావేశాల్లో పాల్గొంటున్నారు. విద్యావేత్తలు, డాక్టర్లు, న్యాయవాదులు, వణిక్ ప్రముఖులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులు, నటులు, మీడియా ప్రతినిధులు, న్యాయవాదులు, మాజీ న్యాయమూర్తులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరవుతున్నారు ముంబైలో అక్షయ్‌కుమార్, రణబీర్‌కపూర్, సల్మాన్ ఖాన్ తదితర తారాగణం భాగవత్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. మంచి సందేశాలు వ్యాప్తి చేసే సినిమాల్లో నటించినందుకు సల్మాన్ ఖాన్‌ను భాగవత్ ప్రశంసించారు. హైదరాబాద్‌లో వామపక్షీయులు కూడా భాగవత్ ప్రసంగానికి హాజరుకావడం గమనార్హం. ఇంత విస్తృత స్థాయిలో వివిధ వర్గాల వారిని ఒక సంస్థ ఆకర్షించడం సాధారణ విషయం కాదు.దేశం ఇప్పుడు ఒక సైద్ధాంతిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. సిద్ధాంతాల ప్రాతిపదికన జరిగిన అనేక ఉద్యమాలు పరీక్షలకు, సమీక్షలకు, వైఫల్యాలకు లోనై కొట్టుకుపోయాయి. సైద్ధాంతిక దారిద్ర్యం అంతటా తాండవిస్తోంది. సమాజం పట్ల, అణగారిన వర్గాల పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించేవారు ఒక మూసలో ఇమడలేకపోతున్నారు. ఇప్పుడే కాదు, గతంలో కూడా తత్వవేత్తలు ఇలాంటి సామాజిక పరిస్థితులను ఎదుర్కొని విశ్లేషించిన సందర్భాలున్నాయి. మరి మోహన్ భాగవత్ ప్రస్తుత అయోమయ పరిస్థితులలో ఏమి మాట్లాడతారా అన్న ఆసక్తితోనే అనేకమంది ఆయన సభలకు హాజరు అవుతున్నారని అర్థం చేసుకోవల్సి వున్నది. రకరకాల భావజాలాల అనుయాయులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆర్ఎస్ఎస్ విస్తరిస్తుండడం, దాని అనుబంధ రాజకీయ సంస్థ అయిన భారతీయ జనతా పార్టీ తిరుగులేని జాతీయ రాజకీయ శక్తిగా ప్రభావ ప్రాబల్యాలను సంతరించుకోవడం ఒక రకంగా సంఘ్ పరివార్ శక్తులకు సదవకాశం.అయితే 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఆర్ఎస్ఎస్ కూడా ఒక నిర్దుష్టమైన స్పష్టతతో ఉన్నదా? ఈ విషయాన్ని తరచి చూడవలసిన అవసరం ఉన్నది. హెగ్డేవార్ స్థాపించిన ఆర్ఎస్ఎస్ కూడా ఇప్పటి ఆర్ఎస్ ఎస్‌కూ ఎంతో తేడా ఉన్నది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి, గత పది సంవత్సరాలకు పైగా నరేంద్రమోదీ ప్రధానమంత్రిగా కొనసాగడానికి కారణమైన ఆర్ఎస్ఎస్ ఇవాళ ఒక సంధి దశలో ఉన్నది. కేంద్రంలో మోదీ ఇవాళ ఏమి చేసినా జనం ఆర్ఎస్ఎస్ వైపు చూస్తున్నారు. మోదీ చేసిన మంచి పనులకు ఆర్ఎస్ఎస్‌కు ఎంత ఘనత లభిస్తుందో, ఆయన తీసుకున్న అన్ని నిర్ణయాలకూ ఆర్ఎస్ఎస్ జవాబుదారీ అవుతుందని చాలా మంది భ్రమిస్తున్నారు. అయోధ్యలో బాల శ్రీరాముడి ప్రతిష్ఠాపన సమయంలో నరేంద్రమోదీ వెనుక మోహన్ భాగవత్ ఉన్న దృశ్యాలను చూసినవారు మోదీకి అన్ని విషయాల్లోనూ మోహన్ భాగవత్ అండగా ఉంటారనుకోవడంలో ఆశ్చర్యం లేదు. విచిత్రమేమంటే జాతీయవాదులు అని తమను తాము చెప్పుకుంటున్నవారు కూడా మోదీ చేసిన అన్ని పనులను పిడివాదంతో సమర్థించడం, ప్రత్యర్థులపై తీవ్ర పరిభాషలో విరుచుకుపడడం ప్రస్తుత సైద్ధాంతిక అయోమయాన్ని మరింతగా తీవ్రతరం చేస్తోంది. ఆర్ఎస్ఎస్‌కూ బీజేపీకి మధ్య ఉన్న తేడాను స్పష్టంగా చెప్పేందుకు మోహన్ భాగవత్ అనేక సమావేశాల్లో ప్రయత్నించారు. ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి రాజకీయ అధికార ఆకాంక్ష లేదని, మొత్తం హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, పౌరుల వ్యక్తిత్వాన్ని నిర్మించడం తమ ఏకైక లక్ష్యమని ఆయన ఇటీవల డెహ్రాడూన్‌లో మాజీ సైనికాధికారుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఆర్ఎస్ఎస్‌ను బీజేపీతో పోల్చి చూడకూడదని, బీజేపీ కళ్లతో ఆర్ఎస్ఎస్‌ను చూడడం అతి పెద్ద తప్పిదమని ఆయన గత ఏడాది కోల్‌కతాలో చెప్పారు.కాని చాలా మంది తటస్థ వాదులకు ఆర్ఎస్ఎస్ అంటే బీజేపీయే. దాదాపు 12 ఏళ్లుగా బీజేపీ అధికారంలో లేకపోతే, ఆర్ఎస్ఎస్‌కు ఇవాళ ఇంత ప్రాధాన్యం లభించేది కాదని వారు వాదిస్తున్నారు. అధికారం అనేది ఒక అయస్కాంతం లాంటిది. ఆ అయస్కాంతానికి ఆకర్షితులైనవారందరూ నేడు ఆర్ఎస్ఎస్‌కు కూడా ఆకర్షితులవుతున్నారు. మోహన్ భాగవత్ సమావేశాలకు వచ్చిన వారందరూ ఆర్ఎస్ఎస్ భావజాలం నచ్చి వచ్చి ఉంటారని అనుకోవడానికి వీల్లేదు. భాగవత్, ఆర్ఎస్ఎస్ పెద్దల దృష్టిలో పడడం వల్ల, ఆ సమావేశాలకు హాజరయ్యామని చెప్పుకోవచ్చు; ఆ పెద్దలతో ఫోటోలు దిగి ప్రచారం చేసుకోవచ్చు; తద్వారా తమకేదో మేలు జరుగుతుందనే అభిప్రాయం అటువంటివారిలో నెలకొని ఉన్నదని స్పష్టమవుతోంది. 'బీజేపీ అధికారంలో లేకపోతే ఆర్ఎస్ఎస్‌ను ఎవరు పట్టించుకుంటారు?' అని ఆ సమావేశానికి వెళ్లి వచ్చిన ఒక మేధావి వ్యాఖ్యానించారు. బహుశా తమలో బలంగా లేని ఒక భావజాలం తమకు నచ్చిందని పైకి ప్రకటించడం వల్ల కొందరు ప్రయోజనాలు, పదవులు, పురస్కారాలు పొంది ఉండవచ్చు. ఈ స్వార్థపరత్వం మరికొందర్ని ఆకర్షిస్తోంది. బీజేపీలో మంత్రులుగా ఉన్నవారందరికీ సంఘ్ భావజాలం గురించి అంత బలమైన అవగాహన ఉన్నదని చెప్పేందుకు ఆస్కారం లేదు. ఈ బూటకత్వాన్ని సంఘ్ పరివార్‌లో కొందరు గమనించే ఉంటారు. 'ముందు వచ్చిన చెవులకంటే వెనుక వచ్చిన కొమ్ములే వాడి' అని వాపోయేవారు లేకపోలేదు.సమాజంలో ఇలాంటి పరిణామాలు సహజమైననప్పటికీ ఇవాళ ఆర్ఎస్ఎస్ అనేది బీజేపీకంటే ఎంతో భిన్నమైన, బలమైన, విస్తృతమైన సంస్థ. బీజేపీ అధికారంలో ఉన్నా, లేకపోయినా ఆర్ఎస్ఎస్ ప్రాధాన్యం తగ్గే అవకాశాలు ఏ మాత్రం లేవు. నిజానికి ఆర్ఎస్ఎస్ ఒక రాజకీయ పార్టీకి కట్టుబడి ఉన్న సంస్థ కానే కాదు.

## ఏపీలో 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రవ్యాప్తంగా 1,683 ఆరోగ్య కేంద్రాల ద్వారా టీకాల పంపిణీ చేపట్టనున్నారు. బాలికల వ్యాక్సినేషన్‌కు తల్లిదండ్రుల్లో ఒకరి సమ్మతి తప్పనిసరి. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసుల గుర్తింపు సర్వే కొనసాగుతోంది. ఈ నెల 28న రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా టీకాల పంపిణీ జరగనున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

## కుమ్మెర ఘటన మానవత్వానికే మచ్చ

మొదటి పేజీ తరువాయి
నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన గొడవలో రెండు నెలల చిన్నారి మృతిచెందిన ఘటనలో దోషులు ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం కెటిఆర్ పరామర్శించారు. తమకు న్యాయం చేయాలని చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. బాధిత కుటుంబం ఆందోళన చేస్తున్న శిబిరం వద్దకి వెళ్లి వారితో మాట్లాడి ధైర్యం చెప్పారాయన. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఘోరాతి ఘోరమైన మానవత్వానికి మచ్చ తెచ్చే విధంగా చిన్నారిని హత్యచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పసిగుడ్డు ప్రాణాలు తీసిన హంతకులను ప్రభుత్వం వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లన్న జాతరలో చిన్నారి తల్లి దర్శనం అడిగినందుకు ఆ పాపను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు. దేవుడు దర్శనం అడిగిన పాపానికి.. దాడి చేసి మానవత్వానికే మచ్చ తెచ్చారని ఆగ్రహించారు. ఈ దారుణానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందేనని హెచ్చరించారు. పసిగుడ్డు ముఖం చూసి తండ్రిని వదలిపెట్టమని ప్రాధేయపడ్డ.. వదలకుండా కాలితో ఆ పాపను తన్నితే చనిపోయింది. యూనిఫామ్‌కి విలువ లేకుండా హంతకులను కాపాడే ప్రయత్నం పోలీసులు చేస్తున్నారు. రెండు నెలల పసిగుడ్డుకు కులం తెలుసా..?, మనుషులను చిన్నచూపు చూసి దర్శనానికి రానివ్వకుండా చేయడం ఘోరం. హంతకులు ఎవరైనా.. ఏ పార్టీవారైనా కచ్చితంగా శిక్షించాల్సిందే. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిది మందిని అరెస్టు చేయాల్సిందే. శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఘటనపై స్పందించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందే. పొత్తిళ్లలోని పసిగుడ్డును హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాల్సిందే. న్యాయం జరిగేదాకా పోరాటం ఆపకండి. దుర్మార్గులను శిక్షించేదాకా వదిలిపెట్టొద్దు. ఈ ఘటనకు కారణమైనా ఎనిమిదిమందిపై హత్యానేరం మోపకపోతే శాసనసభలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. బాధిత కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటాం. కులం, మతం లేదు.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మేం అండగా ఉంటాం' అని కేటీఆర్ భరోసా కల్పించారు.

## నకిలీ వెబ్‌సైట్లతో జాగ్రత్త.. భక్తులకు తితిదే సూచన

మొదటి పేజీ తరువాయి
తిరుమల: తిరుమలలో వసతి గదులు ఇప్పిస్తామంటూ భక్తులను మోసం చేస్తున్న దళారులు, నకిలీ వెబ్‌సైట్లపై తితిదే అప్రమత్తమైంది. ఓ భక్తుడు మోసపోయిన ఘటనలో ఫిర్యాదు అందిన నేపథ్యంలో.. తితిదే విజిలెన్స్ విభాగం సమగ్ర విచారణ చేపట్టింది. విచారణలో తిరుమల శ్రీవారి ఆలయ చిత్రాలు, తితిదే పేరును అనధికారికంగా వినియోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి భక్తులను తప్పుదారి పట్టిస్తున్నట్టు గుర్తించారు. ఫేక్ వెబ్‌సైట్ల ద్వారా భక్తుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు తేలింది.ఈ నేపథ్యంలో నకిలీ వెబ్‌సైట్లపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు తితిదే ఐటీ విభాగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. తితిదే చిహ్నాలు, ఆలయ చిత్రాలను అనధికారికంగా ఉపయోగిస్తున్న వెబ్‌సైట్లపై కాపీరైట్ చట్టం కింద కేసులు నమోదు చేయించింది. దర్శనం, వసతి గదులు, సేవా టికెట్లను తితిదే అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ద్వారానే బుకింగ్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది.

## రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి..

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేట్లు డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని వివరించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు.ఇవాళ సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునికీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## వెలిగొండ పూర్తి కాకుండానే రజగన్ రిబ్బన్ కట్

మొదటి పేజీ తరువాయి
జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యంగా వదిలేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెలిగొండ పనులు పూర్తి అయ్యాయని జగన్ దొంగ మాటలు చెప్పారని ఎద్దేవా చేశారు. పనులు పూర్తికాకుండానే జగన్ రిబ్బన్ కటింగ్ చేశారని సెటైర్లు గుప్పించారు. ఇక్కడి రైతులు సాగునీరు లేకుండా అనేక ఇబ్బందులు పడ్డారని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టు వల్ల మార్కాపురం జిల్లాకు అనేక లాభాలు ఉన్నాయని వివరించారు. బుధవారం మార్కాపురం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. మార్కాపురం జిల్లా ప్రజలు తనకు ఘనస్వాగతం పలికారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఏపీకి పూర్వ వైభవం వస్తుందని వ్యాఖ్యానించారు. పోలవరం జిల్లా ఇస్తానని చెప్పానని.. మాట నిలబెట్టుకున్నా నని, అలాగే మార్కాపురం, మదనపల్లె జిల్లాలు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే అందరూ సహకరించాలని కోరారు. ఏపీకి మేలు చేసేందుకే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తాను కలిశామని ప్రస్తావించారు. అరకు నుంచి ప్రకాశం జిల్లా వరకు కూటమిదే హవానని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు, మార్కాపురం జిల్లాలో నూరుశాతం స్ట్రైక్‌రేట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లా చేస్తానని చెప్పా.. మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. మదనపల్లెకు కూడా న్యాయం చేస్తానని చెప్పా.. చేశానని ప్రస్తావించారు. మూడు వరాలు ఇచ్చేందుకు మార్కాపురం వచ్చానని తెలిపారు. 1995లో మార్కాపురం ప్రజల కష్టాలు తాను చూశానని గుర్తుచేశారు. వెలిగొండ ప్రాజెక్టుతో రైతుల జీవితాలు బాగుపడతాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

2014 నుంచి 2019 మధ్య వెలిగొండ పనులను పరుగులు పెట్టించామని చెప్పారు. మార్కాపురం వెనుకబడిన ప్రాంతమని.. 1996 మార్చి 5వ తేదీన ఈ ప్రాంతానికి వచ్చానని.. ఎక్కడ చూసినా ఫ్లోరైడ్ నీళ్లు కనిపించేవని గుర్తుచేశారు. తమకు శ్రీశైలం నీళ్లు కావాలని ఆనాడు ప్రజలు అడిగారన్నారు. కృష్ణా జలాలు తీసుకొస్తానని ఆరోజు మాట ఇచ్చానని.. వెలిగొండకు ఫౌండేషన్ తానే వేశానని.. పూర్తిచేసే అవకాశం తనకే వచ్చిందని పేర్కొన్నారు. ఒట్టి మాటలు చెప్పి మోసం చేయడం తనకు రాదని చెప్పుకొచ్చారు. 2014 వరకు వెలిగొండ పనులు నత్తనడకన సాగాయని విమర్శించారు. వెలిగొండతో 4 లక్షల ఎకరాలకు

## వేంపల్లె నందీశ్వరాలయంలో ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి
వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆలయానికి రూ. 1.8 కోట్లు మంజూరు చేశారు. మొత్తం ఆరు కోట్ల రూపాయలతో దేవాలయ నిర్మాణం జరిగింది. ఈ కార్యక్రమం తర్వాత.. వైఎస్ జగన్ మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో ప్రజదర్బార్ నిర్వహించనున్నారు. అయితే దీనికి ముందుగా పులివెందుల నివాసం నుంచి బయలుదేరిన వైఎస్ జగన్? వైఎస్ రాజారెడ్డి సోదరిని పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## హెరిటేజ్‌కు విఎస్ఆర్ ఏవియేషన్‌కు ఏం సంబంధం

మొదటి పేజీ తరువాయి
క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉన్న ప్రతి ప్రశ్నకు దీటైన సమాధానం చెబుతాం. వీఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై పూర్తి వివరాలు అందిస్తా అని లోకేశ్ అన్నారు. చిల్లర దొంగలను పట్టుకుని గజదొంగలను వదిలేస్తున్నారన్న బొత్స వ్యాఖ్యలపై కూడా లోకేశ్ స్పందించారు. జగన్ గజ దొంగ అని బొత్స చెబుతున్నారా.. జగన్‌ను పట్టుకోవాలని చెబుతున్నారా..? అని ప్రశ్నించారు. జగన్ చేసే ప్రతి నిరాధార ఆరోపణకి తానెందుకు సమాధానం చెప్పాలి..? అని నిలదీశారు. క్లారిటీ ఇవ్వాల్సిన అవసరమున్న ప్రతి ప్రశ్నకు ధీటైన సమాధానం తాము చెబుతామని పేర్కొన్నారు.జగన్‌ను పట్టుకోమని ఆయన చెబుతున్నారా? అని నిలదీశారు. సిట్ అధికారుల విచారణలో తేలిందంతా అదే కదా అని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో తమపై ఆరుకు పైగా కేసులు పెట్టారని.. ఫైబర్‌నెట్, స్కిల్, ఇన్నర్ రింగ్ రోడ్డు, లిక్కర్, ఇసుక, అసైన్‌మెంట్ భూములపై కేసులు పెట్టారని తెలిపారు.చార్జిషీట్ దాఖలు చేసేటప్పుడు కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం పొందాలని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంత్రులకు అయితే గవర్నర్.. ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీ స్పీకర్ దగ్గర పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. గవర్నర్‌కు ఆధారాలు ఎందుకు చూపలేదని, ఒక్క ఆధారమైన చూపారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. జగన్ హయాంలో పెట్టినవన్నీ తప్పుడు కేసులేనని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేకు ఓ యూనివర్సిటీ పెట్టామని, రెసిడెన్షియల్ క్లాసులు నిర్వహిస్తామని తెలిపారు. రెండు రోజుల పాటు వారంతా పార్టీ కార్యాలయంలోనే ఓరియెంటేషన్ క్లాస్‌లో ఉండాలని సూచించారు. ఈ ఒరియేనీటేషన్‌కి ప్రిన్సిపాల్ సీఎం చంద్రబాబు అని ప్రస్తావించారు. తాము అంతా విద్యార్థులమేనని.. ఎమ్మెల్యేలు, ఎంపీలతో జరిగే సమావేశాలు.. రాజకీయాలకు అతీతమని... ఫ్యామిలీ కాన్సెప్ట్‌లోనే ఇది జరుగుతుందని వివరించారు. ఈ భేటీలో రాజకీయ ప్రస్తావన లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఊజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## రాష్ట్ర చరిత్రలోనే ఆదర్శ కాలనీ

మొదటి పేజీ తరువాయి
110 ఎకరాలలో రూ.125 కోట్లతో జీప్లస్-1 పద్ధతిలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు.

ఈ ప్రాజెక్టు కోసం తాను 14 సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇళ్ల స్థలాల కొరతను అధిగమించి పేదలకు ఇళ్లు పంపిణీ చేసేందుకు ఉమ్మడి రాష్ట్రంలో గృహనిర్మాణశాఖ మంత్రిగా 2013లో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామన్నారు. అప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో 50 శాతం పైగా పనులు పూర్తి చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత భారాస ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా వదిలేసిందని, దీనికోసం నాడు ప్రతిపక్షంలో ఉండి కూడా కృషి చేశానన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఈ ప్రాజెక్టుకు రూ.75 కోట్లు మంజూరు చేయించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు చెప్పారు. 2,160 మంది నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చబోతున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

ప్రతి ఫ్లాట్‌కు రూ.ఆరు లక్షలు ఖర్చు చేసి ఒక్కో ఫ్లాటును 325 స్క్వేర్ ఫీట్‌లలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏ స్థాయిలో అవినీతి జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. మంత్రి వెంట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాజానాకు రూ.43 కోట్ల నష్టం.. ఇద్దరి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి



బుధవారం నల్గొండ మండలంలోని దోమలపల్లి గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ పవార్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల మేర నష్టం కలిగించిన ప్రధాన నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ఖాజానాకు గండి కొట్టినట్లు విచారణలో తేలడంతో వీరిద్దరిపై నల్గొండ రూరల్, చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

# ఆ భూములను కాపాడండి: అసెంబ్లీలో సోమిరెడ్డి.



**భారతీయ వెలుగు/శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
సర్వేపల్లిలో హైవే పక్కన రూ.100కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడాలని మీూా సోమిరెడ్డి కోరారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ..'సర్వేపల్లిలో గత ఐదేళ్లు చాలా ఘోరాలు జరిగాయి. మీూవీజు పార్కు పేరుతో 50 ఎకరాలు, సూరాయపాలెంలో 30 ఎకరాలు, కొమ్మలపూడిలో 19 ఎకరాల భూమిలో స్కామ్ జరిగింది. దీనిపై ఏమైనా చర్యలు మొదలె పెడితే కోర్టుకెళ్లి స్టే తెచ్చుకుంటున్నారు. దీనిపై రెవెన్యూ మంత్రి సమీక్ష చేయాలి' అని ఆయన విన్నవించారు.

## ఇన్ఫోసిస్ స్కాలర్షిప్‌కు"హంసిక" ఎంపిక

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



అనపర్తి జిబిఆర్ జూనియర్ కళాశాలలో ఇటీవల ఇంటర్ పూర్తి చేసిన పందిరి హంసిక 2025--26 విద్యా సంవత్సరానికి ఇన్ఫోసిస్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా ప్రతిభ ఆధారంగా అందిస్తున్న ప్రతిష్టాత్మక ఉపకార వేతనానికి ఎంపిక కావడం జరిగింది.ప్రస్తుతం హంసిక మహారాష్ట్రలోని షాలిని టాయ్ మోగే హోమియోపతి రీసెర్చ్ సెంటర్‌లో బిహెచ్ఎంఎస్ డిగ్రీ అభ్యసిస్తున్నారని,ఆమె చదువు నిమిత్తం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నిర్వాహకులు రూ.4 లక్షలు స్కాలర్షిప్‌కు గాను విద్యార్థి అకౌంట్ కు ఈ ఏడాది నిమిత్తం లక్ష రూపాయలు జమ చేయడం జరిగిందని డిగ్రీ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి, పిఆర్ఎల్ స్వామి తెలిపారు.ఈ విశిష్ట సాధనపై జిబిఆర్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు),డైరెక్టర్లు బి రత్నారెడ్డి,జి జగన్నాథరెడ్డి, డివిఆర్‌ఏ పాపిరెడ్డి, కె హరినాథ రెడ్డి,డాక్టర్ ఎస్ వి వి సత్యనారాయణ రెడ్డి, మల్లిడి ఉమా వెంకటరెడ్డి హంసికను అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చెట్టును ఢీకొట్టిన థార్.. ఒకరి మృతి.

**భారతీయ వెలుగు/ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా/చేజర్ల/ఫిబ్రవరి 25.**



చేజర్ల మండలం ఆదురుపల్లి గురుకుల పాఠశాల సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వెళ్తున్న మహేంద్ర థార్ వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కనున్న చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, వాహనంలో ఉన్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో పొదలకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రత్యేక పూజల్లో వైఎస్ జగన్



వైసీపీ అధినేత జగన్ పర్యటన పులివెందులలో రెండో రోజు సాగుతోంది. నందీశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో జగన్ పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిపై స్వామివారి కటాక్షం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కోర్టులకు మళ్లీ బాంబు బెదిరింపులు



తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు మరోసారి బాంబు బెదిరింపులు రావటం కలకలం రేపుతున్నాయి.తెలంగాణలోని నాంపల్లి కోర్టు, హైకోర్టు.. విశాఖ జిల్లా కోర్టులో బాంబు పెట్టినట్లు దుండగులు హెచ్చరికలు పంపారు. వెంటనే అప్రమత్తమైన బాంబు స్క్వాడ్, క్లూస్ టీం కోర్టు ఆవరణలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకులు ముందుకు సాగాలి




### - జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:25,**
బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థిక ఎదుగుదలకు గాను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకు లింకేజీ రుణాలుగాను నూతనంగా ఏర్పడే మహిళా సంఘాలకు వివిధ బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించాల ని డిఆర్డిఏ, మెప్మా అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్ష రఘురాం, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవి కుమార్, అడిషనల్ డిఆర్డిఓ (సేర్ఫ్) కె. నరసింహులు, వివిధ బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ఏపీలో చట్టం,న్యాయం, రాజ్యాంగం మాటల పుస్తకాలు

## వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చట్టం, న్యాయం, రాజ్యాంగం అనేది కేవలం పుస్తకాల మాటలుగానే మిగిలిపోయాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు.
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం రంగాపురం లో గత నెల జనవరి 26 న గణతంత్ర దినోత్సవం రోజున ఆరవ తరగతి చదువుతున్న అమాయక బాలికపై అత్యాచారయత్నం జరగడం రాష్ట్రాన్ని కుదిపేసిందన్నారు.
ఈ ఘటనలో నిందితుడు నంగన నరసింహ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు నంగన వెంకటరమణ కుమారుడని పేర్కొన్నారు.న్యాయం కోసం బాధిత కుటుంబసభ్యులు(తల్లి,తండ్రి,పెద్దమ్మ, పెదనాన్న, పెదనాన్న కుమారుడు) నిందితుడి ఇంటికి వెళ్లి ప్రశ్నించగా నిందితుడు కత్తి తీసుకుని వారిపైనే దాడికి యత్నించాడని




ఈ సందర్భంగా ఆయన అన్నారు.దీనిపై బిక్కవోలు పోలీసులను ఆశ్రయించిన బాధిత కుటుంబాన్ని మూడు రోజులపాటు స్టేషన్ చుట్టూ తిప్పించుకున్నట్లు తెలిపారు.బిక్కవోలు ఎస్సై వాసంశెట్టి రవికుమార్ న్యాయం చేయడానికి బదులుగా "పెళ్లి కావాలా? పరిహారం కావాలా? నేను మాట్లాడి ఇస్తాను" అంటూ రాజీకి ఒత్తిడి తెచ్చారని బాధితులు వెల్లడించినట్లు చెప్పారు.బాధిత కుటుంబం రాజీకి ఒప్పుకోకుండా, నిందితుడిపై చట్టపరమైన చర్యలు మాత్రమే కోరడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినా తూతూ మంత్రంగానే వ్యవహరించి నిందితుడికి స్టేషన్ బెయిల్ మంజూరు చేశారని కారుమూరు వెంకటరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బాధితురాలి తల్లి, తండ్రి, పెద్దమ్మ, పెదనాన్న, అన్నయ్యలపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు.పోలీసులు ప్రజా సేవకులుగా కాకుండా అధికార పార్టీ నాయకుల ఇళ్ల ముందు వాచ్‌మెన్‌లుగా వ్యవహరిస్తున్నారు. బాధితులను నిందితులుగా మలచడం, లంచాలు డిమాండ్ చేయడం ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి. ఇది రాబందుల రాజ్యానికి నిలువుటద్దం అని కారుమూరి వెంకటరెడ్డి మండిపడ్డారు.
రాజ్యాంగం అమలులోకి వచ్చిన పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజే బాలికపై అత్యాచారయత్నం జరిగినా, నిందితుడికి రాచమర్యాదలు - బాధితులకు జైలు శిక్ష. ఇదేనా సుపరిపాలన? అని నిలదీశారు.ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు నడిపే రాబందుల రాజ్యానికి, జంగల్ రాజ్‌కు సాక్ష్యమని అన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ అన్యాయాన్ని సహించదని బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు అని కారుమూరి వెంకటరెడ్డి హెచ్చరించారు.

# బాంబు పేల్చిన చిన్నమ్మ- అసలు గేమ్ స్టార్ట్

- వేడెక్కుతున్న తమిళ్ రాజకీయాలు
- శశికళ రాజకీయ భవిష్యత్తు, కొత్త రాజకీయ పార్టీనా..?
- క్రియాశీలక రాజకీయాల్లో తిరిగి ప్రవేశము...!
- వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో పోటీ ఎలా జరగనుంది ...!?

**భారతీయ వెలుగు ప్రతినిధి చెన్నై**
త్వరలో అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది తమిళనాడు. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈసారి ఎన్నికల బరిలో తమిళగ వెట్రి కజగం టీవీ కె అధినేత విజయ్ అడుగుపెడుతున్నందున అందరి దృష్టి ఆయనపైనే ఉంది. విజయ్ రాకతో త్రిముఖ పోటీ నెలకొంది. అధికారాన్ని నిలబెట్టుకోవడానికి డీఎంకే.. ఈ పార్టీని గద్దె దింపడానికి ఏఐఏడీఎంకే ఇప్పటికే హోరాహోరీ పోరు సాగిస్తోన్నాయి.
ఈ పరిణామాల మధ్య ఏఐఏడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ తెర మీదికి వచ్చారు. దివంగత ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేడుకలకు ముందు కీలక రాజకీయ ప్రకటన చేయనున్నట్లు సూచించారు. నేడు



ఓ మంచి సమాచారం ప్రకటించబోతోన్నట్లు వెల్లడించారు. అమ్మ జయలలిత పుట్టినరోజు సందర్భంగా ఓ బహిరంగ సభను నిర్వహించబోతోన్నానని, ఈ కార్యక్రమంలోనే ఆ శుభవార్త వెలువడుతుందని శశికళ పేర్కొన్నారు.
ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణ తర్వాత శశికళ రాజకీయ భవిష్యత్తు, కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించే అవకాశాలపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ వ్యాఖ్యలకు ముందు, ఆమె పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎంజీ రామచంద్రన్ తో పాటు జయలలిత చిత్రపటాలకు నివాళి అర్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సన్నాహంగా చెన్నైలో తన మద్దతుదారులతో ఆమె సమావేశం అయ్యారు. ఈ ఉదయం మధురైలో మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు.

**కీలకంగా మారిన పోలింగ్ శాతం, గతంలో ఇలా జరిగింది**
ఒకప్పుడు ఏఐఏడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా, జయలలితకు అత్యంత సన్నిహితురాలిగా ఒక వెలుగు వెలిగారు శశికళ. జయలలిత మరణం తర్వాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఆ దశలో ఆస్తుల కేసులో దోషిగా తేలడంతో పార్టీ నుంచి బహిష్కరానికి గురయ్యారు. బెంగళూరులోని పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో జైలుశిక్షను అనుభవించారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని క్రియాశీలక రాజకీయాల్లో తిరిగి ప్రవేశించాలని నిర్ణయించారు.
దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. జయలలిత అభిమానులు, ఏఐఏడీఎంకే- బీజేపీ పొత్తు పొసగని నాయకులు, ఎడప్పాడి పళనిస్వామి వ్యతిరేక వర్గాన్ని కూడగట్టుకునే ప్రయత్నం చేస్తోన్నారు. చెన్నైలో నిర్వహించిన సమావేశానికి పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. చిన్నమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమెకు అండగా నిలబడతామని శశికళ మద్దతుదారుడు అరసన్ తెలిపారు. 2026 ఎన్నికలలో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే ఉంటామని స్పష్టం చేశారు.

# శంకర్ పల్లి మున్సిపాలిటీని రాష్టంలో ఆదర్శ మున్సిపల్ గా చేస్తా చేర్మెన్ సా త ప్రవీణ్ కుమార్







**భారతీయ వెలుగు ఫిబ్రవరి 24**

- శంకర్ పల్లి మున్సిపల్ చేర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ కుమార్

శంకర్ పల్లి మున్సిపల్ చేర్మెన్ గా సా త ప్రవీణ్ కుమార్ బాధ్యతలను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో తీసుకొన్నారు, ఈసందర్భంగా మాట్లాడుతు శంకర్ పల్లి మున్సిపల్ లో మౌలిక సమస్యల పరిష్కారానికి మొదటి ప్రధ్యాన్యత ఇస్తానని అన్నారు, అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఎమ్మెల్యే కాలే యాదయ్య జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శంకర్ పల్లి మున్సిపాలిటీని రాష్టంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దడానికి తన శక్తి వంచన లేకుండ కృషి చేస్తానని అన్నారు, ఈకార్యక్రమంలో శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చేర్మెన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చేర్మెన్ కాశెట్టి చంద్రమోహన్, మున్సిపల్ వైస్ చేర్మెన్ శ్వేతా పాండురంగారెడ్డి,మున్సిపల్ కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు మణికొండ లలిత మోహన్ రెడ్డి, పిచరి అఖిల యాదిరెడ్డి,దండు రాజేశ్వర్,మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల ఆనంద్, సి హెచ్ అశోక్, బి ప్రశాంత్, బానూరి కృష్ణ, ఉషాకిరణ్ విజయ్, బి సంధ్యారాణి అశోక్ కుమార్, గుండా గిరిజ శేఖర్, గణేష్, ఫైమీద బేగం సమీయొద్దీన్, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ వై ప్రకాష్,నాయకులు పార్సి బాలకృష్ణ,చంద్రమౌళి,బాలకృష్ణ రెడ్డి, సా త రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయం లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించండి

- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్





**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:25,**
సాంకేతిక పరిజ్ఞానం తో వ్యవసాయాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.
బుధవారము వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం మరియా పూర్ గ్రామం నందు భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెల్ల కుసుమ పంటకు క్షేత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల కుసుమ పంట సాగు రైతులకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటగావేయాలని, ఈ కుసుమ పంట వల్ల అధిక దిగుబడి వస్తుందని, జిల్లాలో రెండు లక్షల 26 వేల ఎకరాలలో కుసుమ పంట పండిస్తున్నారని, రాష్ట్రం లో రెండవ స్తానంలో ఉందని, ఉత్పత్తి, ఉత్పాదకత బాగా ఉండే పంటల ను పండించుకుంటే దిగుబడి బాగా వస్తుందని అన్నారు. ఎక్కువ వ్యవసాయం పై రైతులు ఆదార పడి ఉన్నారని, వ్యవసాయం టెక్నికల్ సబ్జెక్ట్ గా ఉంటుంది, అందరు స్మార్ట్ ఫోన్ కలిగి ఉన్నారు. దాని ద్వార వ్యవసాయంలో వచ్చే మార్పులు గమనిస్తూ, సాంకేతిక పద్దతులను పాట్టించాలన్నారు. రైతులు అందరు అధిక దిగుబడి కలిగే పంటలపై పూర్తి అవగాహనా కలిగి ఉండాలన్నారు. రైతులు పంటలు పండించే విషయములో పంట మార్పులు చేయాలి, గ్రామా స్థాయి నుండి దేశ స్థాయి వరకు వ్యవసాయ అభివృద్ధి జరుగు తుందన్నారు. శాస్త్రవేత్తలు కుసుమ పంటలో మెరుగైన విత్తన రకాలు, ఎరువుల నిర్వహణ, చీడ పురుగులు, తెగుళ్ల నియంత్రణ, నీటి వినియోగం,సమర్థత వంటి అంశాలపై వివరించారు.
వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఆదాయ భద్రత కల్పించే ముఖ్యమైన నూనె గింజల పంటగా తెల్ల కుసుమ నిలుస్తోంది. తక్కువ నీటితో సాగు చేయగలగడం, ఎండలకు తట్టుకునే స్వభావం కలిగి ఉండడం వల్ల కుసుమ పంట వర్షాధార ప్రాంతాల్లో విశేషంగా అనుకూలంగా ఉంటుందన్నారు. ప్రత్యేకంగా, అధిక దిగుబడి సాధనకు సిఫార్సు చేసిన విత్తన రకాలు, సమయానుకూల విత్తనం, సమగ్ర పురుగు నిర్వహణ (ఐపీఎం) పద్ధతులు అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమము లో భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కే మాతూర్, ఆత్మ చైర్మెన్ శ్రీనివాష్ రెడ్డి, సైంటిస్ట్ లు, డాక్టర్. జవహర్, సతీష్, సురేష్, తహసిల్దార్ విజయ కుమార్, సర్పంచు పద్మ , రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
గురువారం ఫిబ్రవరి 26, 2026

# వైద్య విధాన పరిషత్ రద్దు చేస్తూ డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మార్పు...

■ కమిషనర్ డాక్టర్ అజయ్ కు శుభాకాంక్షలు ..బైరపాక శ్రీనివాస్

**హైదరాబాద్ జిల్లా 25 ఫిబ్రవరి భారతీయ వెలుగు**
వైద్య విధాన పరిషత్ రద్దు చేస్తూ డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మారుస్తూ రెండు రోజుల కింద మంత్రి వర్గ సమావేశం లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ను వైద్య విధాన పరిషత్ జాయింట్ యాక్షన్ కమిటీ కోర్ కమిటీ మెంబర్ బైరపాక శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.కొన్ని ముఖ్యమైన డిమాండ్స్ నెరవేర్చాలని డిమాండ్ చేశారు 1. 317 జీవోను ఇంప్లిమెంట్ చేస్తూ ప్రమోషన్స్ కల్పించాలని కోరారు.
2. వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని చెప్పారు.
జేఏసీ ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి టీవీవీపీ నుండి జేఏసీ వ్యవస్థాపకులు సోమ మల్లన్న, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినయ్ కుమార్ , జేఏసీ చైర్మన్ గా



ప్రధాన భూమిక పోషించిన ఎమ్మెస్ మూర్తి ,ప్రెసిడెంట్ డాక్టర్ రాహుఫ్ ముఖ్యమైన పాత్ర పోషించిన వారిలో ఉన్నారు.ఈ ప్రకటన రావడానికి ముందు రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి జేఏసీ ఐక్యవేదిక ద్వారా ప్రతి సిఎస్సి ,ఏరియా హాస్పిటల్ జిల్లా ఆస్పత్రిలో అందరూ మాస్ రెప్రెటేషన్ ద్వారా సంతకాలు చేసి ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం వారు గుర్తించి ఉద్యోగుల చిరకాల వైద్య విధాన పరిషత్ రద్దు చేస్తూ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ సర్వీసెస్ గా మారుస్తూ క్యాబినెట్లో మొన్న 23వ తేదీ ఫిబ్రవరి 2026 రోజున నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమైన విషయం. ఈ సందర్భంగా ప్రభుత్వం సమాలోచనచేసి మా ఆకాంక్షను ప్రభుత్వనికి మాకు వారధిగా ఉంటూ న్యాయం చేసిన కమిషనర్ డాక్టర్ అజయ్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు సంపూర్ణంగా తెలియపరచారు. ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర సభ్యులు ఆఫీస్ ముందట టపాకాయలు పేల్చుతూ, స్వీట్ పంచుతూ సంబరంగా నాట్యం చేశారు...ఈ కార్యక్రమంలో ఎం. మరియమ్మ సిస్టర్ , మహమ్మద్ యూనస్ , సత్యనారాయణ రెడ్డి , బి పాండు , శైలజ , క్రిస్టాఫర్ , ఆదిలక్ష్మి , పరాబ్ కుమార్ ,డేవిడ్ , వీరేష్ బాబు,అమృత రావు , ఆంజనేయులు , రవికుమార్, బిక్షపతి, విష్ణు , అలీ, కే వెంకట్ రెడ్డి , బాబురావు , మధుసూదన్ రెడ్డి, కరుణాకర్ , అరుణ్ కుమార్ , ఏ ప్రమీల, పిడి స్వర్ణలత, భూలక్ష్మి, ఇందిరా శ్రీలక్ష్మి , రామారావు, కొత్తపల్లి భరత్ రెడ్డి, శ్రీదేవి, ఝాన్సీ రాణి, భాగ్యమ్మ వీరితో పాటు చాలామంది వివిధ సంఘాల నాయకులు కేటగిరి ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా అధ్యక్షులుగా టి రాజేష్ ఎన్నిక

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 25**
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సంగారెడ్డి 08 వ జిల్లా మహాసభలు 20, 21తేదీలలో జహీరాబాద్ పట్టణంలో జయప్రదంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభలో కొహీర్ మండలం పిచ్చేరాగడి గ్రామానికి చెందిన టి రాజేష్ నీ జిల్లా కార్యదర్శి ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది.



ఈ సందర్భంగా టి.రాజేష్ మాట్లాడుతూ.. నా పై పెట్టిన బాధ్యతను విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని విస్మరించడం సరికాదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కొఠారి కమిషన్ ప్రకారం 10 నిధులు కేటాయించాలనీ,రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకనుగుణంగా
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటలు నిర్వహిస్తామన్నారు.

# ఎమ్మెల్యే కృషితో మెదక్ కు లోనే టెన్త్ స్పాట్ వాల్యుయేషన్

■ ఎమ్మెల్యే రోహిత్ కు ఉపాధ్యాయ సంఘాల అభినందనలు
■ రాష్ట్రంలోనే మెదక్ జిల్లాకు గుర్తింపు తీసుకొస్తున్న ఎమ్మెల్యే రోహిత్
■ ఎమ్మెల్యేను అభినందించిన ఉపాధ్యాయులు, నాయకులు



**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు**
గతంలో అన్ని రంగాల్లో వెనుకబడిన మెదక్ జిల్లాకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రత్యేక చొరవతో మెదక్ జిల్లా కేంద్రం కు ఎంతో గుర్తింపునిస్తుంది. ఇటీవలే మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా, అలాగే గతంలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ కల్పించడంతోపాటు బుధవారం బోర్డ్ ఆఫ్ సెకండరీ అధికారులతో మాట్లాడి మెదక్ లోనే టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అధికారులతో మాట్లాడి మెదక్ లోని ఏర్పాటు చేసేలా అనుమతి ఇస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయం పట్ల గతంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకున్నారు. ఎట్టకేలకు మెదక్ కు టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ తీసుకురావాలనే పట్టుదలతో ఎమ్మెల్యే రోహిత్ ఉన్నత విద్యాశాఖ అధికారులతో మాట్లాడి మెదక్ లోనే స్పాట్ వాల్యుయేషన్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ గుర్తింపు రావడం కోసం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి మెదక్ స్పాట్ వాల్యుయేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేసినందుకుగాను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రాంత ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా మెదక్ ప్రాంతానికి విద్యారంగంలో వివిధ గుర్తింపు హోదాల కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్ రాబోయే రోజుల్లో మెదక్ మరింత పేరు తీసుకువచ్చేలా చూడాలని కోరుతున్నారు.

# బోయిన్పల్లి లో వివాహ వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్‌పల్లి గాయత్రి గార్డెన్స్‌లో యానమంద్ర వారి కుటుంబ సభ్యుల వివాహ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మిత్రుడు సాయి సురేష్ ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులైన లక్ష్మీ కైవల్య సాయికిరణ్‌లను అభినందించి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

# ఇంటర్ పరీక్షల సందర్భంగా బందోబస్తు సిబ్బందితో సమీక్ష

■ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్‌హెచ్ఓ



**పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరీక్షల నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా ఏర్పాట్లను ఎస్‌హెచ్ఓ విజయవర్ధన్ సమీక్షించారు. బుధవారం పరీక్షలు ప్రారంభమైన దృష్ట్యా పరీక్షా కేంద్రాల వద్ద నియమించిన బందోబస్తు సిబ్బందితో సమావేశమై, శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా తగిన సూచనలు ఇచ్చారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎస్‌హెచ్ఓ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎలాంటి ఆందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు. పరీక్షల కాలంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో చట్టం, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పణ





**గజ్వేల్ ఫిబ్రవరి 25, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశక్తి ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు, నిత్య మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవాలలో భాగంగా బుధవారం నాడు శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి అంగరంగ వైభవంగా శివసత్తుల విన్యాసాలతో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచే జరుగుతుందని, త్రిశక్తి ఆలయ ఉత్సవాలలో భాగంగా శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందని, అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు.... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఉదయం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ లో భాగమైన నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా నియమించబడిన గుమ్మల శ్రీజన ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి కూకట్పల్లి నియోజకవర్గం మరియూ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు చేపట్టాల్సిన చర్యలపై అలాగే జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా కూలంకుషంగా చర్చించారు.



కూకట్పల్లి కూడలి వద్ద రానున్న ఫ్లై ఓవర్ చెరువుల సుందరీకరణ, జే ఎన్ టీ యూ వద్ద రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ ప్రణాళికలు అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు.
సమావేశం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జోనల్, సర్కిల్ స్థాయిలో తమతో పాటు అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతీ సమస్యకు పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# శంకర్‌పల్లి 3వ వార్డులో ఘనంగా ఇఫ్తార్ విందు

**భారతీయ వెలుగు ప్రతినిధి శంకర్ పల్లి**
శంకర్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డులో షా నవాజ్, అహ్మద్ సోదరులు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసం శాంతి, సామరస్యం, సహనానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొనాలని



ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ గుప్తా, కౌన్సిలర్లు అశోక్,ఫైముదా సమీ,శేఖర్,జిల్లా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎండీ సలీమ్, నాయకులు బాలకృష్ణ, ఏజాస్, ప్రశాంత్, మహామూద్,ఆరిఫ్, అషు, షారుక్, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు, మత పెద్దలు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# సగర సంగం నాయకురాలు కె.పి లక్ష్మీదేవమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రాష్ట్ర సగర సంగం గౌరవ సలహాదారులు, స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పీ రాంసాగర్ సతీమణి జగద్గిరిగుట్ట సగర సంగం గౌరవ సలహాదారులు కెపి లక్ష్మీ దేవమ్మ మంగళవారం అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం ఉదయం లక్ష్మీదేవమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని రాజేశ్వరరావు ఆకాంక్షించారు.

# జిల్లాలో సజావుగా ఇంటర్ పరీక్షలు..

– పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23వ తేదీన ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయి. పరీక్షల మొదటి రోజు నుంచే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని, ఉత్సాహంగా పరీక్షలు రాస్తున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులు సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనల మేరకు జరుగుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సరైన విధంగా హాజరు నమోదు, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా సమీక్షించారు. పరీక్షా హాళ్లలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాయడానికి తగిన డెస్కులు, లైటింగ్, ఫ్యాన్లు, తాగునీటి సదుపాయం, ఫస్ట్ ఎయిడ్ వంటి ఏర్పాట్లు ఉన్నాయా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 36,928 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,980 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,908 మంది విద్యార్థులకు 98 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు పరీక్షలు జరుగుతున్నాయి. జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తూ సజావుగా జరిగేలా చూస్తున్నారు.

# ఐడీఏ జీడిమెట్ల లోని స్మిలాక్స్ ల్యాబొరేటరీస్‌లో అగ్నిప్రమాదం

- రా మెటీరియల్ విభాగంలో స్టాటిక్ స్పార్క్‌తో మంటలు
- కార్మికుడికి గాయాలు, సిబ్బంది అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 భారతీయ వెలుగు**
ఐడీఏ జీడిమెట్ల ఫేజ్--II పరిశ్రమల ప్రాంతంలో ఉన్న స్మిలాక్స్ ల్యాబొరేటరీస్‌లో మంగళవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ విభాగంలో స్టాటిక్ స్పార్క్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. సిబ్బంది సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పరిశ్రమలో కెమిస్టుగా



విధులు నిర్వహిస్తున్న భద్రాచలం వాసి భానుప్రసాద్ (28) అందించిన వివరాల ప్రకారం, 'ఏ' షిఫ్ట్ పనులు ఉదయం 6.30 గంటలకు ప్రారంభమయ్యాయి అని తెలిపారు. రాత్రి సుమారు 1.00 గంటల సమయంలో రా మెటీరియల్‌ను రియాక్టర్‌కు తరలించే ప్రక్రియలో స్టాటిక్ చార్జ్ ఉత్పత్తి కావడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయని తెలిపారు. ఈ ఘటనలో సహాయకుడిగా పనిచేస్తున్న సుమన్ (30)కు స్వల్ప గాయాలు అయ్యాయి. అతనిని వెంటనే సమీప ప్రైవేట్



ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మంటలు వ్యాపించగానే యూనిట్‌లోని సిబ్బంది అప్రమత్తమై అగ్నిమాపక పరికరాలతో ప్రారంభ దశలోనే అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పూర్తిస్థాయిలో పరిస్థితిని నియంత్రించారు. ప్రమాదంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగలేదని, ఉత్పత్తి విభాగానికి కూడా గణనీయమైన అంతరాయం కలగలేదని సంస్థ వర్గాలు పేర్కొన్నాయి. ఘటనపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. రా మెటీరియల్ హ్యాండ్లింగ్ సమయంలో స్టాటిక్ ఎలక్ట్రిసిటీ నియంత్రణ చర్యలు, గ్రౌండింగ్ వ్యవస్థలు సమర్థంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. పరిశ్రమల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనతో కొంతసేపు కార్మికుల్లో ఆందోళన నెలకొన్నప్పటికీ, సమయానికి స్పందనతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగు.. కాంగ్రెస్ నేతలు.

- మలక్ పేట్ లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం..
- ప్రారంభించిన సుధీర్ రెడ్డి నక్క ప్రభాకర్ గౌడ్. కాంగ్రెస్ నేతలు..

**అలియాబాద్ షామీర్పేట్ ప్రతినిధి ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు**
అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గాడి మలక్‌పేటలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి ,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ లు హాజరయ్యారు
ఆరో వార్డులో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మేకల మాధవి మహేష్ ఐదు లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ నేతలు ప్రారంభించారు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహ వసతి కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని



పేర్కొన్నారు. పేదల జీవితాల్లో స్థిరత్వం,భద్రత కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబాల అభివృద్ధికి దోహదపడాలని లబ్ధిదారులకు సూచించారు.
ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ఒక నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఉన్నట్లయితే వారందరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేయిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తలారి మౌనిక బాబు ,ముద్దం సుధాకర్ రెడ్డి సామల జశ్వంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి మాజీ సర్పంచ్ ఎల్లం మల్లేష్ ,మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి




,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము ,అలియాబాద్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు
చట్లపల్లి నర్సింగ రావు,సతీష్ ,చిలుగురి జ్యోతి మల్లేష్ ,అర్జున్ గారు,భూమిరెడ్డి నవీన్ రెడ్డి ,తంటం యాదగిరి గ,కోడూరి దినేశ్ ,బోయిని సాయి కుమార్ మహమ్మద్ ఇనాయత్ ,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం...కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి గూడు కల్పిస్తాం...
- తెల్లరేషన్ కార్డుతో... ఇంటింటికి సన్న బియ్యం
- సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- వర్గల్ లో...ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలు
- మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి

**వర్గల్ ఫిబ్రవరి,25, భారతీయ వెలుగు**
పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు వర్తింప చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశాలు చేయించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో 3 వేల



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించగా, మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితిలో బాగుంటాయనే లక్ష్యంతో ప్రభుత్వ పథకాలను మహిళల పేరిటనే కేటాయిస్తున్నట్లు చెప్పారు. అలాగే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు పాత కార్డులలో సభ్యులను చేర్చి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా పంట రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి రూ 500 బోనస్ తదితర సాహసోపేత నిండాయాలతో పాటు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర అందజేస్తూన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు కడపల నర్సింహారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బాల్రెడ్డి, నేతలు తవిటి కిష్టయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, అరవింద్ రెడ్డి, మహేందర్ గౌడ్, వహీద్, యాదయ్య యాదవ్, అయ్యగళ్ళ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయంలో వైభవంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ సిఐ రవికుమార్
- శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని సూచన

**గజ్వేల్ ఫిబ్రవరి 25, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రోజు ఉత్సవాల్లో గజ్వేల్ సిఐ రవికుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా సిఐ



రవికుమార్ మాట్లాడుతూ త్రిశక్తి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. బోనాల సమర్పణ, పలారం బండి ఊరేగింపు సమయంలో ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, త్రిశక్తి ఆలయ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో జర్నలిస్టుల భేటీ

- అక్రెడిటేషన్ జీవోను సవరించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన మంత్రి

**హైదరాబాద్:ప్రతినిధి ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు**
జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి గౌరవం పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతని సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మినిస్టర్ క్వార్టర్స్ లో ఇండిపెండెంట్, డిజిటల్ మీడియా



జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మంత్రితో సమావేశమయ్యారు . అక్రెడిటేషన్‌కు సంబంధించిన ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వు (జీవో)లో మార్పులు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో అక్రెడిటేషన్ నిబంధనలను కాలానుగుణంగా సవరించాల్సిన అవసరం ఉందని వారు మంత్రికి వివరించారు. ప్రత్యేకించి ఇండిపెండెంట్ జర్నలిస్టులు, డిజిటల్ న్యూస్ ప్లాట్‌ఫార్మ్‌లలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సరైన గుర్తింపు కల్పించేలా మార్గదర్శకాలను రూపుదిద్దాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి.. జర్నలిస్టుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోవాలని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను ఆదేశించారు. ఈ సమావేశంలో తెలంగాణ డిజిటల్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు స్వామి ముద్దం, సిద్దగౌని సుదర్శన్, మేకల కృష్ణ, ఎక్కులూరి నాగార్జున్ రెడ్డి,ఈ.శ్రీనివాస్ రావు, ప్రభాకర్ సౌదాల, అమర్, ఓయూ శ్రీనివాస్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ అశోక్ దయ్యాల తదితరులు పాల్గొన్నారు. అక్రెడిటేషన్ జీవో సవరణకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వ్యక్తం చేశారు.

# వైభవంగా త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు

- త్రిశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్



**గజ్వేల్, ఫిబ్రవరి 25, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ పట్టణంలోని శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు నక్క రాములు గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని చెక్కుల పంపిణీ కెనాల్. పరిశీలన

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**భారతీయ వెలుగు జనగాం జిల్లా.**
రఘునాథపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మెయిన్ కెనాల్ ద్వారా బొమ్మకూరు రిజర్వాయర్ నుండి ఆంధ్ర తండా,పొట్టి గుబ్బడి తండా,మంగళిబండ తండా,మేకల గట్టు, ఖిలాషాపూర్, మాదారం ఇబ్రహీంపూర్ మరియు పలు గ్రామాలకు వచ్చే సాగునీటి కెనాల్ లో తుంగ, నాచు,సిల్ట్ పూడిక తీత పనులను పరిశీలించిన మరియు (నేషనల్ హైవే 163) గోవర్ధనగిరి నుండి సూర్య తండా,వేపలగడ్డ తండా వరకు పలు గ్రామాలను కలుపుతూ బిటి రోడ్డు ను ప్రారంభించిన మరియు రఘునాథపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిఐ రవికుమార్

**గజ్వేల్ ఫిబ్రవరి 25, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన సందర్భంగా గజ్వేల్ లోని స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన గజ్వేల్ సిఐ రవికుమార్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తూ ఉన్నారని అన్నారు



# నారబోయిన కనకయ్యకు నివాళులర్పించిన దండు యాదయ్య

**మునుగోడు భారతీయ వెలుగు**
మునుగోడు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారాబోయిన రవి తండ్రి నారబోయిన కనకయ్య మృతి చెందారు విషయం తెలుసుకున్న దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు యాదయ్య బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులఅర్పించారు




# మంత్రి వాకిటి శ్రీహరి ని కలిసిన గొల్ల కురుమ సంఘం నాయకులు




**గట్టుప్పల.ఫిబ్రవరి 25. భారతీయ వెలుగు**
గత ప్రభుత్వం లో మునుగోడు లో గొల్లకురుమలకు గొర్రెలపంపిణీ పథకంలో భాగంగా నగదును అకౌంట్లోవేసి ప్రభుత్వం అకౌంటును ఫ్రీజ్ చేయడం తో శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే సాంబశివరావు ఎమ్మెల్సీ సత్యం ఆధ్వర్యంలో గొల్ల కురుమ నాయకులు మంత్రి వాకిటి శ్రీహరి ని కలిశారు. బ్యాంక్ అకౌంట్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తమ కనీసం అవసరాలకు కూడ బ్యాంక్ అకౌంట్ వాడుకోలేకపోతున్నారని వెంటనే ఆకౌంట్ ఫ్రీజుని ఎత్తివేసి లబ్ధిదారులకు యధావిధిగా డబ్బులు ఇవ్వడంతో పాటు పథకాన్ని కొనసాగించాలని మంత్రిని ఎమ్మెల్సీ సత్యం యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జక్కలి ఐలయ్య యాదవ్ , మంగ వెంకటేశ్, కుండె సత్తయ్య,సురేష్ బూడిద లింగయ్య యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, పంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి

- జర్నలిస్టు సంఘాల డిమాండ్
- గన్ పార్కు నుంచి మీడియా అకాడమీకి ర్యాలీ
- అకాడమీ ఎదుట బైఠాయించిన డెస్క్ జర్నలిస్టులు

**భారతీయ వెలుగు**
హైదరాబాద్, ఫిబ్రవరి,25 డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కార్డులను పెంచాలని,అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ జరిగింది. అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్), టీయూడబ్ల్యూజే-143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య
మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని, రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం 23 వేల




అక్రెడిటేషన్ కార్డులిస్తే...ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిందని, అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ, ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.టీయూడబ్ల్యూజే-143 కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ.. అక్రెడిటేషన్ల మంజూరులో వివక్ష తగదని,




జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణ, ఎస్.వెంకటేష్, మహిళా జర్నలిస్టు పి. పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం సమర్పించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు, నేతలు



**భారతీయ వెలుగు బ్యూరో, ఫిబ్రవరి 25**
పరకాల నియోజకవర్గం 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గట్టి కొప్పుల శ్రీలత-రమేష్ కూతురు శ్రీవాణి-సుజన్ కుమార్ వివాహ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసురు విజయ్ చందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 25**
గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కూడిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు వివిధ శాఖలు తీసుకుంటున్న చర్యల గురించి శాఖల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల



కలిగే అనర్థాలపై వీలైనంత ఎక్కువగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిర్వహించే సమావేశాల్లోను మత్తు పదార్థాల వాటిల్లే అనర్థాలపై అవగాహన కల్పించాలని డీఈవో కు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో నెలలో ఒకరోజులో కొంత సమయాన్ని మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని అందజేయాలని సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, డీఈవో ఎల్. వి. గిరిరాజ్ గౌడ్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, ఎస్సీడీపీఓ డాక్టర్ శ్రీనివాస్, డీ డబ్ల్యు ఓ విశ్వజ, కేఎంసీ నుండి డాక్టర్ సంధ్య, డాక్టర్ అనిత రెడ్డి, ఎన్ఐ టీ , కేయూ, ఎస్సార్ యూనివర్సిటీలతోపాటు కిట్స్, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరుదైన గౌరవం... వరంగల్ ఎంపీ డా.కడియం కావ్యకి అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత

- ఇండియా--సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా ఎంపికైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఎంపీ డా. కావ్యకు ప్రశంసలు కురిపించిన ఓరుగల్లు ప్రజలు






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 25**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యకి అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా--సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ (కాన్ఫరెన్స్ అండ్ ప్రోటోకాల్ బ్రాంచ్) అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం -- సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్‌సభ స్పీకర్ కి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. భారత్--సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ నామినేషన్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి గర్వకారణమని, అంతర్జాతీయ పార్లమెంటరీ వేదికపై తెలంగాణకు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.

# 27న హైదరాబాద్‌లో జరిగే నిరాహార దీక్షను జయప్రదం చేయండి

- బీసీ ఇంటెలెక్టువల్స్ ఫోరం ఆధ్వర్యంలో..

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 25**
గత కొన్ని సంవత్సరాలుగా బడ్జెట్‌లలో బీసీలకు అగ్రకుల పార్టీలు తీరని అన్యాయం చేస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా 27-02-2026 తేదీన (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ముందు బీసీ ఇంటెలెక్టువల్స్ ఫోరం (బీ సి ఐ ఎఫ్) వ్యవస్థాపక చైర్మన్ శ్రీ టి చిరంజీవులు ఐ ఏ ఎస్ (రిటైర్డ్) ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఫోరం నాయకులు ప్రకటించారు.
ఈ నిరాహార దీక్షలో బీసీలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం ద్వారా పాలకులకు గట్టి సందేశం ఇవ్వాలని బీసీ ఇంటెలెక్టువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కే. వీరస్వామి పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం బీసీఐఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో మెజారిటీగా ఉన్న




బీసీలకు వారి జనాభా నిష్పత్తి మేరకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని, కేటాయించిన నిధులను సక్రమంగా విడుదల చేసి బీసీల అభివృద్ధికి ఉపయోగించా లన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీసీఐఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ..
రాష్ట్రంలోని బీసీ సంఘాల నాయకుల్లో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఉత్తమ నాయకత్వంగా శ్రీ టి చిరంజీవులు నిలిచారని ప్రశంసించారు. బీసీలపై రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వివక్షను అరికట్టాలంటే చిరంజీవులు సార్ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. బీసీఐఎఫ్ కోర్ కమిటీ సభ్యులు ప్రొఫెసర్ బెనర్జీ మాట్లాడుతూ, నిజాయితీగా, నిక్కచ్చిగా, సూటిగా, స్పష్టంగా, అమ్ముడుపోకుండా నిలబడుతూ ఉద్యమాన్ని సరైన దిశలో నడిపిస్తున్న చిరంజీవులు సార్ నాయకత్వంలో, బీసీఐఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక రోజు నిరాహార దీక్షను బీసీలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరో కోర్ కమిటీ సభ్యులు మండల పరిషరాములు మాట్లాడుతూ.. బీసీలలో అత్యంత వెనుకబడిన ఎంబీసీలకు న్యాయం జరగాలంటే చిరంజీవులు సార్ నాయకత్వమే శరణ్యమని అన్నారు. చిరంజీవులు సార్ నాయకత్వంలో ప్రజాక్షేత్రంలో జరుగుతున్న మొట్టమొదటి పోరాటాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజ్ మహ్మద్, రవితేజ మొదలగు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల నేపథ్యంలో కాలేజీల వద్ద పోలీస్ బందోబస్తు

- బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన మటవాడ సిఐ కరుణాకర్ రావు







**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 25**
మాట్వాడ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎన్.కరుణాకర్ రావు పట్టణంలోని పలు కాలేజీల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు సిబ్బందిని తనిఖీ చేశారు. పరీక్షల సందర్భంగా శాంతియుత వాతావరణం కొనసాగేందుకు అవసరమైన భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థులకు ట్రాఫిక్ సంబంధిత ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.పరీక్ష సమయాల్లో ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించి,విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చూడాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన,వారి భద్రత మరియు సౌకర్యాల కోసం వరంగల్ పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

# చదువును మించిన డబ్బు లేదు: పెద్దిటి బుచ్చిరెడ్డి

- నేటి బాలలు రేపటి తరానికి మార్గదర్శకం కావాలి
- సాయి రామ్ కాన్వెంట్ హై స్కూల్‌లో కార్గిల్, సింధూరు ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 25**
చదువుతో ఏదైనా సాధ్యమని, చదువును మించి డబ్బు లేదని పెద్దిటి బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం సాయి రామ్ కాన్వెంట్ హై స్కూల్‌లో చిన్నారుల వార్షికోత్సవ వేడుకలు సందడితో ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలు రంగురంగుల వేషధారణలతో వేదికపైకి వచ్చి నృత్యాలు, పాటలు, నాటికలతో ప్రేక్షకులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నారు.అమాయక నటన, ఉత్సాహభరిత ప్రదర్శనలు తల్లిదండ్రులను ఆనందపరిచాయి.ప్రత్యేకంగా కార్గిల్ యుద్ధం, ఆపరేషన్ సింధూరు అంశాలపై ప్రదర్శించిన నాటికలు ప్రేక్షకుల




ప్రశంసలు అందుకున్నాయి. కార్గిల్ యుద్ధంలో సైనికుల త్యాగాలు, దేశసేవ భావనలను చిన్నారులు హృద్యంగా ఆవిష్కరించగా.., సింధూరు ప్రాధాన్యతను ప్రతిబింబించే ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ
కార్యక్రమానికి కరస్పాండెంట్ పెద్దిటి బుచ్చి రెడ్డి హాజరై చిన్నారులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలల రేపటి భావితరానికి మార్గదర్శకులు కావాలని,ఇంత డబ్బు నా ఆస్తిపాస్తులు ఎంతున్న చదువు ఉంటే అన్నీ ఉన్నట్టేనని, చదువును మించిన బలం లేదని, చదువుతోపాటు పిల్లలకు ఆటపాటలపై, క్రీడల పైన శ్రద్ధ చూపాలని ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలను ఉత్తేజ పరిచిన వాళ్ళమవుతామని, కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ టీచర్లకు ఈ సందర్భంగా అభినందించారు. తెలిపారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మనసా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు దేశభక్తి, సాంస్కృతి సాంప్రదాయాలను విలువల పెంపకానికి పాఠశాల కట్టుబడి ఉందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా కొనసాగించారు.

# విరోష్ జంటకు ప్రధాని శుభాకాంక్షలు

## విషెష్ చెబుతూ మోడీ లేఖ

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25**
విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరికొన్ని గంటల్లో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. వీరి వివాహం ఉదయ్ పూర్ లో జరగనుంది. రష్మిక, విజయ్ వివాహం రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్ లో ఉన్న ఐటీసీ హోటల్లో గ్రాండ్ గా జరగనుంది. వారి వివాహ వేదిక వద్ద మూడు అంచెల భద్రతను మోహరించినట్లు తెలుస్తోంది. స్థానిక పోలీసులు, హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం, అంతర్జాతీయ భద్రతా మధ్య ఈ వేడుక జరగనుంది. వీరి వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే హాజరుకానున్నారు. అంబానీకి కుటుంబం విజయ్ దేవరకొండ వివాహానికి హాజరు కానున్నారు. ఇప్పటికే అంబానీ ఫ్యామిలీ ఉదయ్ పూర్ కు చేరుకుంది. అదేవిధంగా విజయ్ దేవరకొండ , రష్మిక వివాహానికి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రధాని మోడీ లేఖ రాశారు. ఫిబ్రవరి 26 న విజయ్ , రష్మిక వివాహం జరగనుంది. కాబోయే వధూవరులకు మోడి శుభాకాంక్షలు తెలిపారు. సప్తపదితో జీవితాంతం స్నేహంతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందజేశారు. అలాగే విజయ్ రష్మిక జీవితం అద్భుతంగా ఉండాలని కోరుకుంటూ.. పరస్పరం గౌరవం, ప్రేమ, బాధ్యతలను పంచుకోవాలని మోడి సూచించారు. కాగా విజయ్, రష్మిక వివాహానికి కేవలం 100 మంది అతిథులను మాత్రమే ఆహ్వానించారు. అతిథులు, సన్నిహితుల కోసం మార్చి 4న హైదరాబాద్ లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. అభిమానుల కోరిక మేరకు తమ పెళ్లి వేడుకకు 'విరోష్' అని పేరు పెట్టినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

# వెంకట్రావుపల్లి సర్పంచ్ పత్తి అనిత రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు సాహెబ్ హుస్సేన్ .

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 25...**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పత్తి అనిత -- కృష్ణా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించిన కార్యక్రమం అత్యంత ఘనంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. గ్రామ ప్రజల హర్షధ్వానాల మధ్య జరిగిన ఈ సత్కార వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పట్ల సర్పంచ్ చూపిస్తున్న చిత్తశుద్ధి, నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనలో తీసుకున్న చర్యలు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేయడం నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు.



ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పుతూ అందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్న సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం గొప్ప విషయం అని అన్నారు.

నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, చింతిరెడ్డి కోమల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి అనేది ఒకరి కృషితో సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు--ప్రజలు కలిసి పనిచేస్తేనే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సర్పంచ్ పత్తి అనిత -- కృష్ణా రెడ్డి స్పందిస్తూ గ్రామ ప్రజల ఆశీస్సులు, పెద్దల మార్గదర్శకత్వం, నాయకుల సహకారం వల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ప్రతి వార్డులో సమానంగా అభివృద్ధి పనులు చేపట్టడం, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చూడడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ఐక్యత, పరస్పర గౌరవం, అభివృద్ధి పట్ల ఉన్న సంకల్పం ఈ కార్యక్రమం ద్వారా స్పష్టంగా ప్రతిబింబించింది.

# వ్యవసాయ పొలంలో రైతు గుండెపోటుతో మృతి...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25...**



కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు వేణుగోపాల్ రావు (వయస్సు సుమారు ...55 సంవత్సరాలు) వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం తన పొలానికి వెళ్లిన సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై కుప్పకూలినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.పొలం వద్ద పనిచేస్తుండగా ఛాతినొప్పి రావడంతో అక్కడే కూర్చున్న ఆయన కాసేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు స్థానిక రైతులు పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అక్కడికి చేరుకుని సమీప ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే వైద్యులు పరిశీలించి అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించినట్లు సమాచారం.ఈ ఆకస్మిక మరణంతో జగ్గయ్యపల్లి గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. వేణుగోపాల్ రావు కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవారని, గ్రామంలో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్న సాదాసీదా వ్యక్తిగా పేరొందినవారని గ్రామ పెద్దలు తెలిపారు.రైతు కుటుంబానికి ఇది తీరని లోటుగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల ఒత్తిడి, ఆరోగ్య సమస్యలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచించారు. గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిసింది.వేణుగోపాల్ రావు మృతిపై గ్రామంలో ఒక రోజు దుఃఖ వాతావరణం నెలకొనగా, ఆయన అంత్యక్రియలు కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించనున్నట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను సన్మానించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్..

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25...**

జమ్మికుంట పట్టణంలో నూతనంగా మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సాహితీవేత్తలు, అభిమానులు, యువ నాయకులు పాల్గొని చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

జమ్మికుంట పట్టణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమం ఆత్మీయతతో, ఆనందోత్సాహాలతో సాగింది. చైర్మన్ ని కలిసిన మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసం మీద గెలిచి బాధ్యతలు స్వీకరించిన మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. సాహిత్యం, సాంస్కృతిక రంగాలకు ప్రోత్సాహం అందించడంతో పాటు పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, కాలువల నిర్మాణం, రోడ్ల విస్తరణ, వీధి దీపాల మెరుగుదల, పార్కుల అభివృద్ధి, పాఠశాలల మౌలిక వసతుల పెంపు, యువతకు క్రీడా వేదికల ఏర్పాటు వంటి అంశాలపై చైర్మన్ తన కార్యాచరణను వివరించారు. పట్టణ ప్రజల సమస్యలను త్వరితగతిన



పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, జమ్మికుంటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా సేవ చేయడమే తన ధ్యేయమని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరవేయడానికి కృషి చేస్తానని, పట్టణంలోని ప్రతి వార్డులో సమగ్ర అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

సమ్మయ్య మాట్లాడుతూ, యువ నాయకత్వం పట్టణానికి కొత్త దిశానిర్దేశం ఇస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా చైర్మన్ కి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమం సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం



అందజేసి సత్కరించిన తర్వాత స్నేహపూర్వక చర్చలు జరిగాయి. పట్టణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు మిట్టపల్లి సురేందర్ సహకారం అందిస్తామని తెలిపారు. యువతలో చైతన్యం నింపే సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు జమ్మికుంట వేదిక కావాలని ఆకాంక్షించారు.

జమ్మికుంట ప్రజలు నూతన చైర్మన్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, పట్టణంలో పారదర్శక పాలన సాగాలని కోరుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజా సేవ అనే మూడు లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆశిస్తున్నారు.

ఈ సత్కార కార్యక్రమం జమ్మికుంట రాజకీయ, సాంస్కృతిక వర్గాల్లో ప్రత్యేక చర్చకు దారి తీసింది. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే దిశగా మొలుగు ప్రశాంత్ కుమార్ కృషి చేస్తారని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# ఇందిరమ్మ ఇల్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదు

**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 25**



మంథని మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లను నియమించలేదని లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వస్తున్న వార్తలలో ఎలాంటి నిజం లేదని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గుండ రాజు, తీగల సమ్మయ్య, పోలు శివ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డులలో ఏ వార్డులో లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వినతి మేరకు 54 ఇండ్లను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలని పూర్తి సహకారం అందిస్తామని, ఎవరైనా లబ్ధిదారులను బెదిరింపులు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధి కోసమే అధికార కాంగ్రెస్ పార్టీని పార్టీ కార్యకర్తలను బదునం చేస్తున్నారని పోతారవేణి రాజయ్య, అట్టెం వినయ్, కొంతం శ్రీను, మోహన్, నాయని సంతు ఆరోపించారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన శ్రీనివాసాచారి.

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 25**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడుతూప్రాన్‌కు చెందిన సామాజిక కార్యకర్త, విద్యావేత్త కె. శ్రీనివాసాచారి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం శ్రీనివాసాచారి రచించిన "21వ శతాబ్దంలో మానవవాదం" గ్రంథాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,




ప్రస్తుత ఇంచార్జ్ సిద్ధిపేట జిల్లా ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పాల్గొన్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా అవినీతి వ్యతిరేక పోరాటం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న తూప్రాన్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు శ్రీనివాసాచారిని పార్టీ శ్రేణులు సాదరంగాఆహ్వానించాయి.ఈ కార్యక్రమంలో తూప్రాన్ మామిండ్ల కృష్ణ ముదిరాజ్, నాగరాజు గౌడ్, మల్లేష్ తదితర జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలనకు శ్రీనివాసాచారి అనుభవం పార్టీకి బలాన్నిస్తుందని పేర్కొన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఒకటవ వార్డులో ఆయన చేసిన ప్రచారం వల్ల పార్టీ ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని తెలిపారు. 2009 నుండి తూంకుంట నర్సారెడ్డి తో సన్నిహితంగా పనిచేస్తున్న శ్రీనివాసాచారి, తూప్రాన్ గజ్వేల్ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓసి జేఏసీ నేతలకు ఘనస్వాగతం పలికిన ఓసి ఐకాస రాష్ట్ర నాయకులు



**భారతీయ వెలుగు-హైదరాబాద్:**

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు, ఓసి ల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించటానికి రైతు భాగస్వామ్యంతో ఏర్పడే ప్రత్యేక రైతు చట్టం తేవాలని , ఈడబ్ల్యూఎస్ బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్ల్యూఎస్ వారితోనే వెను వెంటనే భర్తీ చేయాలని, అమలవుతున్న రిజర్వేషన్లలో క్రిమిలేయర్ పద్ధతి అమలు చేయటానికి ప్రత్యేక చట్టం తేవాలని, ఈడబ్లూఎస్ అర్హతకు 10 లక్షల వార్షిక ఆదాయపరిమితి విధించాలని రైతు భీమా వయో పరిమితిని 70 ఏళ్లకు పెంచాలని కోరుతూ ఓసి జేఏసీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో 23న జాతీయ స్థాయి భారీ మహా ధర్నా విజయవంతంగా నిర్వహించి డిల్లి నుండి హైదారాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చందుపట్ల నరసింహ రెడ్డి,సలహాదారు రావుల నరసింహ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి,, రాగిడి రవీందర్ రెడ్డి, నల్లా రాజిరెడ్డి, కంది సందీప్ రెడ్డి తో పాటు ఐకాస జాతీయ రాష్ట్ర నాయకులకు స్థానిక రాష్ట్ర ఐకాస, వివిధ జిల్లాల నాయకులు ఘన స్వాగతం పలికారు. డిమాండ్ల నెరవేరవరకు నిరంతర పోరాటం చేస్తామనీ ప్రభుత్వాలకు ఆరు నెలల గడువు ఇస్తున్నామని ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ఓసి జేఏసీ జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు , గోపి జైపాల్ రెడ్డి లు డిమాండ్ చేశారు.

# టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన హుజురాబాద్ ఏసిపి మాధవి...

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 25....**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నూతన డైరీని ఏసీపీ మాధవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. మొదటిగా ఫెడరేషన్ ప్రతినిధులు ఏసీపీ మాధవిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిపి, జర్నలిస్టుల సంఘం కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి




తీసుకెళ్లడంలో మీడియా కీలక సేతువుగా పనిచేస్తుందని అన్నారు. నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు నిజాలను అందించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పోలీస్ శాఖ మరియు మీడియా పరస్పర సహకారంతో పనిచేస్తే శాంతి భద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాబురావు మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఎల్లప్పుడూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత, వృత్తి పరమైన గౌరవం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు ఏసీపీ మాధవికి డైరీ ప్రత్యేకతలను వివరించారు. ఈ డైరీలో ప్రభుత్వ ముఖ్య కార్యాలయాల ఫోన్ నంబర్లు, అత్యవసర సేవల వివరాలు, జర్నలిస్టులకు ఉపయోగపడే ముఖ్యమైన సమాచారం పొందుపరచినట్లు తెలిపారు. ఇది జర్నలిస్టులకు నిత్యవసర సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు. వారు మీడియా వృత్తి ఎదుర్కొంటున్న సవాళ్లు, సోషల్ మీడియా ప్రభావం, నకిలీ వార్తల నివారణ వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజలకు బాధ్యతాయుతమైన సమాచారం అందించడం ప్రతి జర్నలిస్టు కర్తవ్యమని వారు అన్నారు.

చివరిగా అందరూ కలిసి ఫెడరేషన్ ఐక్యతను మరింత బలోపేతం చేసుకుంటూ, సమాజ సేవలో ముందుండాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 26, 2026

# రైతులకు వ్యవసాయ పంటకు పెట్టుబడి రైతు భరోసా ఓట్టి మూట మాటలేనా ...???

» రైతులకు పంట పెట్టుబడి కోసం రైతు భరోసా మాయ మాటలేనా....???
» రైతులు పండించుకున్నటువంటి పంటకు రైతు భరోసా వేస్తానన్న హామీ తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ...!!!
» ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పరిపాలన...!!!
» కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతన్నలు రైతు భరోసా ఇవ్వకుంటే ధర్నాలు రాస్తారోకోలు చేసే ప్రయత్న నిర్ణయం...!!!
» కబినెట్లో రైతు భరోసా గురించి మాట్లాడలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..??
» రైతు భరోసా పై నిరాశల్లో రైతన్నలు..!!!



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 25**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే ఇందిరమ్మ పాలన సాగుతుందని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాల అనంతరం స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది అలాంటి పరిపాలన రెండు సంవత్సరాల కాలఅనంతరంస్థానిక సర్పంచులు లేకుండా అధికారులే పరిపాలన సాగించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాల అనంతరం స్థానిక సర్పంచ్ ఎన్నికల ను నిర్వహించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమని అనంతరం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలను నిర్వహిస్తామని మాట చెప్పి తప్పిన అనంతరం మున్సిపాలిటీ ఎన్నికలను నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మున్సిపల్ ఎన్నికల అనంతరం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను నిర్వహిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడిగా రైతు భరోసా పథకం ద్వారా రైతులకు బ్యాంకు ఖాతాలో వేస్తామన్నడబ్బులను ఇప్పటికీ వేయకపోవడంతో అప్పులు చేసుకొని పంట సాగు చేసుకుంటున్న రైతన్నలు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ మాజీముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుబంధు ద్వారా రైతుల ఖాతాలో రైతులపంట సాగుకోసం సరైన సమయాలలో వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 10 సంవత్సరాలలో తాను చేసిన అభివృద్ధి పనులు ఎన్నో చేశారని బీఆర్ఎస్ పరిపాలన పది సంవత్సరాలు సజావుగాని సాగిందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత రెండవ దిశలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కొంత మంది బిఆర్ఎస్ నాయకులు స్వార్థపర రాజకీయం చేయడంతో నే కాకుండా అరాచాలకు అక్రమాలకు పాల్పడుతూ భూకబ్జాలు చేపట్టడంతోనే మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లోబిఆర్ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని అదే కోవలో నేడు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అదే కొవ్వను నడుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమన్వయంగా కళ్ళకు గంతలు కట్టి విధంగా అని అగుపడుతుందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్నలే తగిన గుణపాఠం చెప్ప పోవచ్చు అని పలు పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనుకుంటున్నారు దేశానికి పట్టుకొమ్మలాంటి రైతన్నకు పంట పండించుకునేందుకు రైతు భరోసా పేరుతో పంట పండించుకోవడానికి పెట్టుబడిగా వేస్తానన్న రైతు భరోసా ఇప్పటికి వేయకపోవడంతో రైతన్నల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విరక్తి చెందుతుందని నగ్నసత్యంగా భావించవచ్చునని పలువురు తెలియజేస్తున్నారు. ఇక వేస్తాం అగా వేస్తాం అంటూ రైతన్నలను మురిపించుకుంటూ ఇప్పటివరకు రైతు భరోసా వేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతన్నలు కన్నెర్ర చేస్తున్నారు ఇకనైనా రైతు భరోసా వేయకుంటే ధర్నాలు చేసే ప్రయత్నంలోనే ఉన్నామని పలువురు రైతులు తెలియజేస్తున్నారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కనుకరించి రైతు భరోసా వేస్తేనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతుందని లేని ఎడల రైతులం అనుకుంటే చేయలేనిది ఏమి లేదని రైతు అంటేనే రాజు రాజు తలుచుకుంటే రాజ్యంలో నీతి నిజాయితీ పరిపాలన సాగుతుంది అని అలాంటి రాజును పరీక్షిస్తే రాజ్యం ఏమవుతుందో అందరికీ తెలుసునని అలాంటి రాజు అంటే రైతు అలాంటి రైతును తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షిస్తుంది రైతు కన్నెర్ర చేసేంతవరకు చూడవద్దని పత్రిక ముఖంగా పలువురు రైతన్నలు తెలియజేస్తున్నారు ఇకనైనా రైతు భరోసా రైతు ఖాతాలో వేస్తేనే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగుతుందని లేనియెడల గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని పలువురు రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి రోజు పరీక్ష

**– 157 మంది విద్యార్థులకు 156 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 25**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయ రావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాని.
తెలియజేసిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగామొదటి రోజు మొదటి సంవత్సరం 157 విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 156 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్టు అధికారులు తెలిపారు. ఒక విద్యార్థి హాజరు కాలేదని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గురువారం నాడు ద్వితీయ సంవత్సర పరీక్ష జరగడానికి అన్ని పోటీ ఏర్పాట్లు స్పేసామని విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని అక్రతత్వం పాటించకుండా సరైన సమయానికి వచ్చి పరీక్షలు రాయాలని పరీక్షల్లో రాసినప్పుడు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా మీకు సంబంధించిన ఇన్విజిలేటర్ ను సంప్రదించి మీకు ఎటువంటి ప్రశ్న పత్రాలలో అనుమానాలు ఉన్న వారిని అడిగి మరి తెలుసుకొని పరీక్ష రాయాలని ఆయన తెలియజేశారు పరీక్షలు రాసేటప్పుడు విద్యార్థులు భయాందోళనకు గురి అవ్వడంతో మీరు రాస్తున్నటువంటి పరీక్ష ఏమి రాస్తున్నారు అర్థం మీకు కూడా కాకుండా ఉంటుందని అలాంటి భయంతోనాలను పెట్టుకోకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని ఆయన తెలియజేశారు



## అక్రమంగా ఇష్క్ రవాణా చేస్తున్న డాక్టర్లను పట్టుకున్న పోలీస్ సిబ్బంది....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాల నియంత్రణ కోసం పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 25-02-2026 నాడు ఫిర్యాది తన సిబ్బందితో కలిసి సాధారణ టౌన్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతానికి చేరుకున్నారు.
ఆ సమయంలో అనుమానాస్పదంగా ఒక ట్రాక్టర్ ట్రాలీ వేగంగా ప్రయాణిస్తున్నట్లు గమనించి, సిబ్బంది వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. డ్రైవర్‌గా ఉన్న వ్యక్తిని జక్కె రాజు (తండ్రి: సంపత్, గ్రామం: తనుగుల)గా గుర్తించారు. ట్రాక్టర్ నంబర్ టీఎస్ 10 ఎ 4903, ట్రాలీ నంబర్ టీజీ 36 ఎ 5890 గల వాహనంలో మానేరు వాగు నుండి అనుమతి లేకుండా తవ్వి తీసుకువచ్చిన ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నిర్ధారించారు.
వాహనానికి సంబంధిత అనుమతిపత్రాలు, రవాణా చలాన్లు చూపించలేకపోవడంతో చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించినందుకు సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పట్టణ పరిధిలో అక్రమ ఇసుక రవాణా నిర్మూలనకు ప్రత్యేక నిఘా బృందాలు పనిచేస్తున్నాయని, ప్రజలు కూడా చట్టవ్యతిరేక చర్యలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.



## నేత్రదాత చిదురాల శ్రీనివాస్ సంస్మరణ సభ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25 ...**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీలో 25-02-2026 బుధవారం రోజున నేత్రదాత కీర్తిశేషులు చిదురాల శ్రీనివాస్ (60) సంస్మరణ సభను వారి నివాసంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.
గత 13-02-2026న గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన చిదురాల శ్రీనివాస్ తన మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడం ద్వారా అపూర్వమైన మానవతా సందేశాన్ని అందించారు. ఆయన చేసిన ఈ మహోన్నత సేవకు గుర్తింపుగా నిర్వహించిన సంస్మరణ సభ భావోద్వేగ వాతావరణంలో జరిగింది.
సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చగిరి నరహరి మాట్లాడుతూ, చిదురాల శ్రీనివాస్ నేత్రదానం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఒక మనిషి జీవితం ముగిసినా, అతని కళ్ళ ద్వారా మరొకరికి వెలుగు నింపడం అత్యున్నత దానమని కొనియాడారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ సభకు విచ్చేసిన బంధుమిత్రులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ దానం పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు కార్తీక్, కుమార్తె ఆకినపల్లి అనూష, అల్లుడు విజయకుమార్ మరియు కుటుంబ సభ్యులకు జ్ఞాపికలను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.
7వ వార్డు కౌన్సిలర్ ఫెరోజ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు, ముస్త్యాల జగదీశ్వర్, చిటికేసి శివానందయ్య తదితరులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, శ్రీనివాస్ సేవాస్ఫూర్తి ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని, సమాజానికి ఉపయుక్తమైన మార్గంలో ఆయన చూపిన దారిలో ముందుకు సాగుతామని తెలిపారు.
సమాజంలో అవయవ దానాలపై అవగాహన పెంపొందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. చిదురాల శ్రీనివాస్ సేవలను స్మరించుకుంటూ, ఆయన చేసిన నేత్రదానం మరెందరికో ప్రేరణగా నిలవాలని సభలోని పలువురు ఆకాంక్షించారు





## జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ సన్మానించిన పెయింటర్ అసోసియేషన్......

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 25...**

జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని ఘనంగా సన్మానిస్తూ పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చిన చైర్మన్ కి పెయింటర్ సంఘం సభ్యులు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు.
ఈ కార్యక్రమానికి అధ్యక్షులు జక్కే రవీందర్ అధ్యక్షత వహించగా, జమీర్, శ్యామ్, శ్రీనివాస్, మొగిలి, సమస్య అస్మాన్, బిపిన్, గుడ్డు, రాజేష్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో సంఘ నాయకులు చైర్మన్ నాయకత్వాన్ని కొనియాడుతూ, పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జక్కే రవీందర్ మాట్లాడుతూ, "జమ్మికుంట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే సామర్థ్యం మొలుగు ప్రశాంత్ కుమార్ కి ఉందని మాకు నమ్మకం ఉంది. మా పెయింటర్ అసోసియేషన్ తరఫున పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో ఎప్పుడూ భాగస్వాములమవుతాము" అని పేర్కొన్నారు.
మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, "పట్టణంలోని కార్మిక వర్గాల సమస్యలను పరిష్కరించడం మా ప్రాధాన్యత. పెయింటర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో పట్టణ సౌందర్యీకరణ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాం" అని తెలిపారు. కార్మికుల సంక్షేమం, ఉపాధి అవకాశాల విస్తరణ, పట్టణ పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ, కొత్త మున్సిపల్ పాలనలో పట్టణం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేసి, వారి నాయకత్వంలో జమ్మికుంట అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని కోరుకున్నారు.
సన్మాన కార్యక్రమం అనంతరం పరస్పర అభిప్రాయాలు పంచుకొని, సంఘ బలోపేతం మరియు పట్టణాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.





## జియం కార్యాలయంలో 6వ "ప్రయాస్" కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 25:**

ఆర్జీ.1 జియం కార్యాలయం సమావేశ హాలులో సింగరేణి సంస్థలో సిఎంపిఎఫ్ అధ్వర్యంలో 6వ "ప్రయాస్" అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల భవిష్య నిధి పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా జీరో పెండెన్సీ సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో సిఎంపి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె.గోవర్ధన్ ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా 100 రివైజ్డ్ పి.పి.ఓ ఆర్డర్స్ ను జియం ఆర్జీ. శ్రీ లలిత్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా జియం తెలియజేస్తూ ఆర్జీ.1 ఏరియా ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నెంబర్ అలాట్ మెంట్, పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లెయిమ్స్ త్వరితగతిన పూర్తీ చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా సిఎంపి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరి మాట్లడుతూ సింగరేణి ఉద్యోగులకు సంభందించిన పెండింగ్ సియంపియఫ్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. సిఎంపిఎఫ్ కు సంబధించి ఏదేని పెండింగ్ ఉన్నచొ గనుల సంక్షేమాదికారులను సంప్రదించలని తెలిపారు. క్లెయిమ్ ల తక్షణ పరిష్కారం చేయాలనీ అలాగే మార్చి నెల చివరలో అందరు కూడా పెన్షన్ కొరకు జీవన్ ప్రమాణ్ చేయాలనీ, తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల చివరలో పదవి విరమణ పొందనున్న సిఎంపి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరి పచౌరిని జియం లలిత్ కుమార్, పర్సనల్ అధికారులు వారిని శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేసి వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ సమావేశములో యస్.ఓటు జియం చంద్ర శేఖర్, డి.జి.యం ఫైనన్స్ ధనలక్ష్మిభాయ్, పర్సనల్ అధికారులు వేణు, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, ఫిరోజ్ ఖాన్, గనుల సంక్షేమ అధికారులు గణేష్, నిహాల్ సాయి, నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్ రజిని, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కాళ్ళు ప్రాణాలకు నిశ్శబ్ద ముప్పు ధమని వ్యాధి ఎందుకు ముఖ్యమైనది .యశోద హాస్పిటల్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 25**

హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌కు చెందిన వాస్కులర్ సర్జన్ డాక్టర్ ఎస్ శ్రీకాంత్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతు మధుమేహంతో నివసిస్తున్న వారిలో 30 శాతం మందికి రోగలక్షణ లేదా నిశ్శబ్ద పరిధీయ ధమని వ్యాధి ఉందని అన్నారు.

ఈ వ్యాధి దీని బారిన పడిన వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేయడమే కాకుండా, మొత్తం కుటుంబంపై అపారమైన శారీరక, మానసిక , ఆర్థిక భారాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ వ్యాధిని సకాలంలో గుర్తించడం , చికిత్స చేయడం వల్ల అనేక మంది ప్రాణాలను, కుటుంబాలను కాపాడవచ్చునీ,ఈవ్యాధి గణనీయమైన సంఘటనలు, భారీ సామాజిక ప్రభావాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఈ అనారోగ్యం గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం ఇప్పటికీ ఉందనీ ,ప్రజలు దాని నివారణ, గుర్తింపు , అందుబాటులో ఉన్న వివిధ చికిత్సా ఎంపికలను అర్థం చేసుకోవాలనీ,పి ఎ డి కి ముఖ్యమైన కారణాలు డయాబెటిస్ మెల్లిటస్ , పొగాకు దుర్వినియోగం,ఇతర కారణాలలో రక్తపోటు, అధిక రక్త కొలెస్ట్రాల్ , బంధన కణజాల రుగ్మతలు మొదలైనవి ఉన్నాయనీ,రక్త నాళాలు మూసుకుపోవడం వల్ల కాలుకు ఆక్సిజన్ , పోషక సరఫరా దెబ్బతింటుందనీ,ప్రారంభ దశలో కనిపించే ఒక సాధారణ లక్షణం రోగి నడిచేటప్పుడు కండరాల నొప్పి, ఇది విశ్రాంతితో తగ్గుతుందనీ




,తరువాత ఒక వ్యక్తి విశ్రాంతి సమయంలో కూడా నొప్పిని అనుభవించవచ్చునీ ,ఇది నిద్రకు భంగం కలిగిస్తుందనీ ,జీవన నాణ్యతను దెబ్బతీస్తుంది కాబట్టి చాలా మందికి కాలి వేళ్లపై పూతల లేదా గ్యాంగ్రీన్ అభివృద్ధి చెందుతుందనీ,ఇది మొత్తం పాదం లేదా కాలును ప్రభావితం చేస్తుందనీ ,ఈ క్రమం ఎల్లప్పుడూ అనుసరించబడకపోవచ్చు , వ్యాధి వ్యక్తికి ఉన్నప్పుడు మాత్రమే బయటపడవచ్చునీ,పాదం యొక్క ఇన్ఫెక్షన్,ఇది ఎక్కువ కాలం నయం కాకపోవచ్చు అనీ,పాదంలో గాయం లేదా ఇన్ఫెక్షన్ వస్తుందనీ, ఇది ఎక్కువ కాలం నయం కాకపోవచ్చు, ఆ వ్యక్తికి నయం కాని గాయాలు లేదా పెద్ద ఇన్ఫెక్షన్లు వస్తాయనీ, చివరికి కాలు తొలగించాల్సి వస్తుందనీ,ఎవరైనా నయం కానప్పుడు లేదా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు నొప్పి, గ్యాంగ్రీన్ లేదా నయం కాని గాయం వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలనీ ,రక్త నాళాలకు పరీక్షలు చేయించుకోవాలనీ ,మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోనీ, సరైన పాద సంరక్షణ తీసుకోవాలనీ ,ఆరోగ్యకరమైన జీవనశైలి అంటే ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం , పొగాకు మానుకోవడం, చాలా మందిలో వ్యాధి అభివృద్ధి చెందకుండా నిరోధించవచ్చు , వ్యాధి తీవ్రతను కూడా తగ్గించవచ్చునీ, జీవనశైలి మార్పు, చక్కెర నియంత్రణ, పర్యవేక్షించబడిన వ్యాయామ విధానం, మందుల ద్వారా ప్రారంభ లక్షణాలను నిర్వహించవచ్చునీ,మరింత అధునాతన వ్యాధికి యాంజియోప్లాస్టీ, సంబంధిత విధానాలతో ధమనులను తెరవడానికి ఎండోవాస్కులర్ జోక్యం లేదా శస్త్రచికిత్స అవసరం అవుతుంది లేదా శస్త్రచికిత్సా అంటుకట్టుటను ఉపయోగించి మూసివేతను దాటవేయవచ్చునీ ,ఇటీవలి కాలంలో యాంజియోప్లాస్టీ వంటి ఎండోవాస్కులర్ జోక్యాలు ప్రజాదరణ పొందాయి ఎందుకంటే అవి అనస్థీషియా లేకుండా చేయవచ్చు, కుట్టు అవసరం లేదు, నొప్పి ఉండదు , రోగి ప్రక్రియ తర్వాత త్వరగా ఇంటికి నడవవచ్చు. ఇందులో రక్తనాళంలోకి చొప్పించిన సూది ద్వారా, ప్రత్యేకమైన బెలూన్లు , స్టెంట్లను ఉపయోగించి మూసివేతను తెరుస్తారనీ ,
ఎక్స్-రే కింద
అనస్థీషియా లేకుండా చేయవచ్చు, ఇందులో, రక్తనాళంలోకి చొప్పించిన సూది ద్వారా, ఎక్స్-రే మార్గదర్శకత్వంలో ప్రత్యేకమైన బెలూన్లు , స్టెంట్లు , సంబంధిత పద్ధతులను ఉపయోగించి ఆక్లూజన్ తెరవబడుతుందనీ ,చికిత్సా పద్ధతుల్లో పురోగతితో, విచ్ఛేదనం నుండి మరిన్ని అవయవాలను కాపాడటం సాధ్యమైందనీ తెలిపారు.

## నర్సాపూర్ రాయరావు చెరువులో గుర్తు తెలియని శవం

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 25**





మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలోని రాయరావు చెరువులో ఒక గుర్తుతెలియని మగ మనిషి శవం లబయహయం అయింది, అట్టి శవాన్ని పరిశీలించి చూడగా, అందాజా వయసు 40-45 సంవత్సరాలు, ఎత్తు: 5’2”, చామనఛాయ రంగు, గుర్తులు: ఎరుపు రంగు చెక్స్ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉండి, చర్మమంతా ఉడిపోయి, కళ్ళు తెరిచి ఉండి, నాలుక మొత్తం ఉబ్బి, తల వెంట్రుకలు గుండు చేసి ఉంది.ఇశవాన్ని ఎవరైన గుర్తు పట్టిన ఎడల నర్సాపూర్ యస్ఐ యగు ఏ రంజిత్ కుమార్, ఫోన్ నం. 8712657941 లేదా సిఐ ఏ జాన్ రెడ్డి, 8712657940. గారికి తెలుపగలరు.

## హరీష్ రావు తిరుమల ప్రసాదాన్ని అందించిన హరీష్ రెడ్డి

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 25:**



మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావుకు బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు, రామగుండం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డి కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందించారు. అనంతరం రామగుండం నియోజకవర్గ పరిస్థితులపై వివరించారు.

## మేయర్ ను సత్కరించిన “శక్తి” సొసైటీ



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 25:**
రామగుండం మేయర్ గా బాధ్యతలు చేపట్టిన మహాంకాళీ స్వామిని “శక్తి పబ్లిక్ వెల్ఫేడ్ సొసైటీ” ట్రాన్స్ జెండర్స్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం అందిస్తామని మేయర్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు కామేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ నవ్య, జాయింట్ సెక్రెటరీ దుర్గ, కోశాధికారి అనూష రజిని తదితరులు పాల్గొన్నారు.

## డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి

**-జర్నలిస్టు సంఘాల డిమాండ్**
**-గన్ పార్కు నుంచి మీడియా అకాడమీకి ర్యాలీ**
**-అకాడమీ ఎదుట బైఠాయించిన డెస్క్ జర్నలిస్టులు**

**భారతీయ వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్, ఫిబ్రవరి,25: డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కార్డులను పెంచాలని,అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ జరిగింది. అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),టీయూడబ్ల్యూజే-143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని, రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం




23 వేల అక్రెడిటేషన్ కార్డులిస్తే...ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిందని, అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ, ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.టీయూడబ్ల్యూజే-143 కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ,




అక్రెడిటేషన్ల మంజూరులో వివక్ష తగదని, జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణ, ఎస్.వెంకటేష్, మహిళా జర్నలిస్టు పి. పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం సమర్పించారు.

## “సీట్ బెల్ట్ తో మీ ప్రాణాలకి రక్షణ”

**- సురక్షిత ప్రయాణం.. ప్రజల భద్రతే మా పోలీస్ ప్రాధాన్యం...**
**- ఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 25:**






రోడ్డు ప్రమాదాలను నిర్మూలించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరీవ్ ఆలివ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు ప్రత్యేక సీట్‌బెల్ట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ ఈ.రమేష్, సిబ్బంది తో కలిసి గాంధీ చౌరస్తా, కార్ టాక్సీ అడ్డా ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లను గుర్తించి, వారికి చట్టపరమైన చర్యలతో పాటు అవగాహన కల్పించారు. సీట్ బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదు, మీ స్వీయ భద్రత కోసం. రోడ్డు ప్రమాదాలలో సీట్‌బెల్ట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతోందన్నారు. ప్రతి ఫోర్‌వీలర్ డ్రైవర్ డ్రైవింగ్ సమయంలో తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సీఐ సూచించారు.

## మార్చి 3న మెగా రంగ్ హోలీ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

**భారతీయ వెలుగు ప్రతినిధి.జమ్మికుంట ఫిబ్రవరి 25..**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మార్చి 3న నిర్వహించనున్న మెగా రంగ్ హోలీ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో బ్రదర్స్ టీమ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

రంగుల హరివిల్లుగా, సంగీత నృత్యాల సందడితో, యువత ఉత్సాహాన్ని రెట్టింపు చేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి బ్రదర్స్ టీమ్ తరఫున ఉచితంగా సురక్షిత రంగులు, డీజే సంగీతం, స్ప్రింక్లింగ్ వాటర్ సిస్టమ్ వంటి సౌకర్యాలు కల్పించారు. విద్యార్థులు, యువత ఆనందంగా భద్రతా నిబంధనలు పాటిస్తూ హోలీ పండుగను జరుపుకునేలా ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ హాజరై హోలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువత ఐక్యత, సౌభ్రాతృత్వంతో





పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా మద్యం సేవనం, గుడ్లు విసరడం, ధూమపానం వంటి ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు పూర్తిగా నిషేధించబడ్డాయని నిర్వాహకులు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నియమాలను పాటిస్తూ, పరస్పర గౌరవంతో రంగుల



పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

ఈ మెగా రంగ్ హోలీ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు బ్రదర్స్ టీమ్ ఆర్గనైజర్స్ పాతకల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరామ్, సామల వెంకట్ రెడ్డి, కొత్త గణపతి రెడ్డి, పనికరి మహేష్, మహేష్ ప్రణయ్, శివనాగరాజు, సందీప్, అఖిరానందన్ తదితరులు కృషి చేస్తున్నారు.

జమ్మికుంట పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ రంగుల వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. రంగుల సందడితో, ఆనందోత్సాహాలతో జమ్మికుంటలో హోలీ పండుగ ప్రత్యేకంగా నిలవనుంది.

## ఎన్టిపిసిని సందర్శించిన ఆర్ఈడీ

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్ (రామగుండం), ఫిబ్రవరి 25:**



ఎన్టీపీసీ సౌత్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆర్ఈడీ) అరిందం సిన్హా రామగుండం పర్యటనలో భాగంగా ప్రాజెక్టు లను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణ ప్రాజెక్టుకు చేరుకొన్నారు. అనంతరం తెలంగాణ ప్రాజెక్టు క్యాంటీన్ ను ప్రారంభించారు. అదేవిధంగా రామగుండం ప్రాజెక్టు కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం యూనియన్, అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఈడీ చందన్ కుమార్ సామంత, జీఎంలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామిని దర్శించుకున్న యాంకర్ సుమ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని ప్రముఖ యాంకర్ సుమ కనకాల బుధవారం దర్శించుకుని ప్రత్యేక



పూజలు చేశారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించారు. స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనం గావించగా, ఆలయ సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ స్వామి వారి శేష వస్త్రాన్ని కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక కార్యక్రమానికి హాజరైన ఆమె భీమేశ్వర స్వామి దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ నునుగొండ రాజేందర్, నరాల రాజు, అర్చకులు చందు, శరత్ ఉన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 26, 2026

# రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యంపై డీజీపీకి బిజెపి నాయకుల ఫిర్యాదు.

హైదరాబాద్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు
బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ఘటనలపై తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి.

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వరుస హింసాత్మక ఘటనలు శాంతిభద్రతలపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటూ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి ఆధ్వర్యంలో బిజెపి నాయకుల బృందం రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు లేఖను సమర్పించింది. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు గారు, వేముల అశోక్ గారు, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు గారు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి గారు, మల్క కొమురయ్య గారు, బిజెపి మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ గారు, తదితరులు పాల్గొన్నారు.

ఈ లేఖలో ప్రధానంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ, కామారెడ్డి పట్టణం, అలాగే నిజామాబాద్ జిల్లా రుద్రూర్ ప్రాంతాల్లో జరిగిన మూడు తీవ్రమైన సంఘటనలను ప్రస్తావిస్తూ, ఇవన్నీ రాష్ట్రంలో చట్టసువ్యవస్థ పూర్తిగా క్షీణించిందనే దానికి నిదర్శనమని బిజెపి పేర్కొంది.

ఈ మూడు ఘటనలపై ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా... నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల్లో చట్టంపై విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ స్పష్టం చేసింది. అదేవిధంగా బీజేపీ కార్యకర్తలపై బనాయించిన తప్పుడు కేసుల ఉపసంహరించుకోవాలని డీజీపీకి సమర్పించిన లేఖలో పేర్కొనడం జరిగింది.

డీజీపీ శివధర్ రెడ్డిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి తీవ్రంగా దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

బాన్సువాడ, కామారెడ్డి, రుద్రూర్ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన వరుస ఘటనలు రాష్ట్రంలో మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితులపై డీజీపీకి పూర్తి వివరాలతో వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు.

బాన్సువాడ ఘటనపై మాట్లాడుతూ, ఒక హిందూ యువతి భక్తి గీతాలు వినడాన్ని అభ్యంతరం చెప్పి ఆమెపై దాడి చేసే ప్రయత్నం చేయడం, అవమానించడం ద్వారా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఈ ఘటనకు నిరసనగా హిందూ సంస్థలు బంద్‌కు పిలుపునివ్వగా, ఆ సందర్భంలో ప్రధానంగా భారతీయ జనతా పార్టీకి చెందిన హిందూ యువకులనే లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకపక్షంగా అరెస్టులు చేశారని విమర్శించారు. సుమారు 27 మందిని జైలుకు పంపడమే కాకుండా, మరికొందరిని "అప్స్కాండింగ్"గా చూపుతూ వారి కుటుంబాలను వేధిస్తున్నారని అన్నారు.

కామారెడ్డిలో, బిజెపి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు గుంపుగా వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటనలో వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారని, మజ్లీస్ పార్టీకి చెందిన వారి సహకారం కూడా ఉందని తెలిపారు. బిజెపి కార్యకర్తలు అడ్డుకోవడం వల్లే ఎమ్మెల్యేకు ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో, స్థానిక న్యాయవాది కళ్యాణిపై దాడి చేయడం అత్యంత అమానుషమని అన్నారు. ఒక మహిళా న్యాయవాదిపై దాడి జరగడం చట్టసువ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో సూచిస్తోందని వ్యాఖ్యానించారు. ఈ ఘటన కూడా మత ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేలా జరిగిందని తెలిపారు.

ఉత్తర తెలంగాణ మొత్తం మీద మజ్లీస్ పార్టీకి చెందిన అరాచకాలు పెరుగుతున్నాయని, కొన్ని వర్గాలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నాయని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ కూడా అధికార పార్టీ ఒత్తిళ్లకు లోబడి పనిచేస్తోందని, దాడులు ఎదుర్కొన్న వారిపైనే కేసులు పెట్టి, అసలు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.

జూబ్లీహిల్స్ లో అమ్మవారి ఆలయం, బార్కాస్ లో హనుమాన్ ఆలయం, సఫిల్‌గూడ, ముత్యాలమ్మ ఆలయం, కీసర హనుమాన్ ఆలయం వంటి పలు ఆలయాలపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఇవన్నీ ఒకే దిశగా జరుగుతున్నాయా? దీని వెనుక ఎవరు ఉన్నారు? అని ప్రశ్నించారు. ఈ ఘటనలను అడ్డుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ప్రోత్సహిస్తున్నట్టు పరిస్థితులు ఉన్నాయని అన్నారు.

అపీస్మెంట్ పాలిటిక్స్ వల్లే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్న రాంచందర్ రావు గారు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, ఘర్షణలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యత పూర్తిగా ముఖ్యమంత్రి చేతుల్లోనే ఉందని, హోంమంత్రిగా కూడా ఆయనే ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఈ అంశాలపై డీజీపీ సానుకూలంగా స్పందించి, తగిన విచారణ చేపడతామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

# గోదావరి పుష్కరాల భద్రత ఏర్పాట్లపై చర్యలు ప్రారంభించండి :

**డిజిపి బి.శివధర్ రెడ్డి**

హైదరాబాద్ :ఫిబ్రవరి 25 : భారతీయ వెలుగు
గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లపై తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి శివధర్ రెడ్డి అన్నారు. డిజిపి కార్యాలయంలో బుధవారం నాడు ఈ మేరకు వివిధ జిల్లాల పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యార్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిజిపి మాట్లాడుతూ....ఈ మహోత్కార్యక్రమానికి సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల సౌకర్యాలపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... వచ్చే సంవత్సరం జూన్ 26 నుండి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు పకడ్బందీ భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. గోదావరి నది ప్రవహిస్తున్న జిల్లాల పోలీసు అధికారులు ఇప్పటి నుంచే పుష్కర పనులపై దృష్టి సారించాలని, ఏర్పాట్లను ముమ్మరం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి గోదావరి పుష్కరాల సమయంలో ఉమ్మడి జిల్లాలు ఉండేవని, ప్రస్తుతం జిల్లాల సంఖ్య పెరిగిన దృష్ట్యా క్షేత్రస్థాయిలో పనులపై అధికారులు సమగ్ర నివేదికలు తయారు చేయాలన్నారు. ఇటీవలి




మేడారం జాతరలో వినియోగించిన సాంకేతిక నైపుణ్యాన్ని, అనుభవాన్ని ఈ పుష్కరాల్లోనూ సమర్థంగా వాడాలని ఆయన సూచించారు.

ఈ పుష్కరాల సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని పుష్కరాల భద్రత ఏర్పాట్ల నిర్వహణలో ఈసారి అత్యాధునిక ' టెక్నాలజీ'ని పెద్ద ఎత్తున వినియోగించ వచ్చన్నారు. ప్రధానంగా సీసీ కెమెరాలు, ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) వ్యవస్థ, వాహన నంబర్లను గుర్తించే ఏఎన్‌పీఆర్ కెమెరాలు, డ్రోన్ సర్వైలెన్స్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీని పర్యవేక్షించేందుకు వీడియో అనలిటిక్స్, హీట్ మ్యాప్స్ వంటి సాంకేతికతను జోడించి, స్టేట్ లెవల్ రియల్ టైమ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని,ప్రయాగ్రాజ్, నాశిక్ కుంభమేళాల తరహాలో వేలాది కెమెరాలతో పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. భక్తుల కోసం ప్రత్యేకంగా యూనిఫైడ్ మొబైల్ యాప్, డిజిటల్ డిస్ప్లే బోర్డులను అందుబాటులోకి తేవచ్చన్నారు. అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ వాహనాల ట్రాకింగ్ సిస్టమ్ వంటి సదుపాయాలను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీమతి శైలజ రామయ్యార్ మాట్లాడుతూ.... గోదావరి నది ప్రవహిస్తున్న నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి జయశంకర్ భూపాలపల్లి, ములుగు,భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లో అధికారులు పనులను ప్రారంభించాలన్నారు. నది నీటి నాణ్యతను, గాలి, శబ్ద కాలుష్యాన్ని ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి నాణ్యత పర్యవేక్షణ, స్మార్ట్ బిన్స్, ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్ కలిగిన పారిశుద్ధ్య వాహనాలు తాత్కాలిక సోలార్ గ్రిడ్ వంటివి ఈ పుష్కరాల ప్రత్యేకత కానున్నాయన్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, ఐ జి పి లు ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, గజరావు భూపాల్, శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్, వివిధ జిల్లాల ఎస్పీలు ,కమిషనర్లు , ఎండోమెంట్ శాఖాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు.

# సిఐడి నుంచి సైబరాబాద్‌కు రెండు కేనైన్‌లు

హైదరాబాద్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు.
తెలంగాణ రాష్ట్ర సిఐడి నుంచి రెండు పోలీస్ కేనైన్‌లు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు రిపోర్ట్ చేసినట్లు సిఎస్‌డబ్ల్యూ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ హనుమంతరావు తెలిపారు. ఈ రెండు కేనైన్‌లతో కలిపి ప్రస్తుతం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల మొత్తం సంఖ్య 18కి చేరిందన్నారు. వీటిలో పేలుడు పదార్థాల గుర్తింపుకు 12, మాదకద్రవ్యాల గుర్తింపుకు 2, ట్రాకర్ జాగిలాలు 4 ఉన్నాయని చెప్పారు. సిఐడి నుంచి రిపోర్ట్ చేసిన కేనైన్‌లలో 'రానా' (బెల్జియన్ మాలినోయిస్, 4 ఏళ్లు), 'రాడో' (లాబ్రడార్, 10 ఏళ్లు) ఉన్నాయని వెల్లడించారు. నేరాల ఛేదన, పేలుడు పదార్థాల గుర్తింపు, ట్రాకింగ్ వంటి కీలక విధుల్లో ఈ కేనైన్‌లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ఏడీసీపీ తెలిపారు. బీడీ టీం ఆర్ఐ నాగరాజు సారథ్యంలో, ఆర్ఎస్ఐ వెంకటేష్ సహకారంతో ఈ కేనైన్‌ల సేవలు మరింత సమర్థంగా వినియోగంలోకి వస్తాయని పేర్కొన్నారు. పోలీస్ కేనైన్‌లను విధుల ప్రకారం విభజించారని తెలిపారు. పేలుడు పదార్థాల



గుర్తింపు కేనైన్‌లు ప్రముఖుల కార్యక్రమాలు, ప్రజా ప్రతినిధుల సమావేశాలు, యాంటీ సబోటాజ్ చెకింగ్, బెదిరింపు కాల్స్ వంటి సందర్భాల్లో ఉపయోగపడుతున్నాయని వివరించారు. ట్రాకర్ కేనైన్‌లు నిందితులను గుర్తించడం, మిస్సింగ్ వ్యక్తులు లేదా వస్తువులను వెతకడం, సాక్ష్యాలు కనుగొనడంలో దర్యాప్తుకు సహాయపడుతున్నాయన్నారు. నార్కోటిక్ కేనైన్‌లు గంజాయి, కొకైన్, మెతాంఫెటమైన్, ఓపియం, ఎండీఎంఏ, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలను గుర్తించడంలో కీలకంగా పనిచేస్తున్నాయన్నారు. సైబరాబాద్ పోలీస్ కే9 స్క్వాడ్ విభాగం జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటుతోందని తెలిపారు. నార్కోటిక్ కేటగిరీకి చెందిన కేనైన్ 'తేజ' 2024--25లో రాంచీలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో కాంస్య పతకం సాధించడంతో పాటు, హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్‌లో కూడా కాంస్య పతకం గెలుచుకుందన్నారు. పేలుడు పదార్థాల గుర్తింపు కేటగిరీకి చెందిన కేనైన్ 'రీనా' తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో హైదరాబాద్‌లో, అలాగే 2025లో వరంగల్‌లో జరిగిన పోటీల్లో కాంస్య పతకాలు సాధించిందని పేర్కొన్నారు. బ్రీడ్‌ల వారీగా లాబ్రడార్ బ్రీడ్‌కు చెందిన కేనైన్‌లు ఎక్కువగా ఉండగా, డోబర్‌మాన్, బెల్జియన్ మాలినోయిస్ బ్రీడ్‌ల కేనైన్‌లు కూడా సేవలందిస్తున్నాయి. లాబ్రడార్ బ్రీడ్ కెనడా మూలాలు కలిగి బ్రిటన్‌లో అభివృద్ధి చెందినదిగా, డోబర్‌మాన్ జర్మనీకి చెందినదిగా, బెల్జియన్ మాలినోయిస్ బెల్జియంకు చెందిన ప్రత్యేక శిక్షణ బ్రీడ్ అని తెలిపారు.

# ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

**హాజరు శాతం 96.90% నమోదు**



సంగారెడ్డి, ఫిబ్రవరి 25:- భారతీయ వెలుగు
జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు.మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 16,438 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 1,178 మంది విద్యార్థులు ఉన్నారు.మొత్తం 563 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ కోర్సుకు చెందిన 414 మంది, వృత్తి కోర్సుకు చెందిన 149 మంది విద్యార్థులు ఉన్నారు.మొత్తం హాజరు శాతం 96.90%గా నమోదైంది. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 4 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# చెర్లపల్లి పీఏసీలో ఆయుర్వేద గ్రామం, కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్ ప్రారంభం

హైదరాబాద్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు.





ఖైదీల సంక్షేమం, పునరావాసానికి మరొక ముందడుగుగా చెర్లపల్లి ఖైదీల వ్యవసాయ కాలనీ (పీఏసీ)లో ఆయుర్వేద గ్రామం మరియు కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్ను డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు.

ఆరు సంవత్సరాల విరామం అనంతరం పీఏసీలో ఆయుర్వేద గ్రామాన్ని పునఃప్రారంభించడం ద్వారా జైలు శాఖలో సంక్షేమ ఆధారిత సంస్కరణలకు నూతన ఊపిరి పోసినట్లు అయింది. ఇదే శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన రెండో ఆయుర్వేద గ్రామం కాగా, మొదటిది సికాలో విజయవంతంగా ప్రారంభమైంది.ఇదే సందర్భంలో జైలు శాఖ చరిత్రలో తొలిసారిగా ఏర్పాటు చేసిన కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్ను కూడా ప్రారంభించారు. ఇది జైలు పరిశ్రమల విస్తరణకు, నైపుణ్యాభివృద్ధికి దోహదపడే వినూత్న చర్యగా నిలుస్తోంది.ఈ సందర్భంగా డీజీ డా. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ, ఆయుర్వేద గ్రామం ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు ఖైదీల పునరావాసానికి దోహదపడే మోడల్ ప్రాజెక్ట్ అని తెలిపారు. అసలైన ఆయుర్వేద చికిత్సలు, థెరపీలు నామమాత్రపు చార్జీలతో అందుబాటులో ఉంటాయని చెప్పారు. దీని ద్వారా జైలు వ్యవస్థ మరియు సమాజం మధ్య అనుబంధం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఖైదీలకు అర్హత కలిగిన నిపుణుల పర్యవేక్షణలో ఆయుర్వేద చికిత్సలు, వెల్నెస్ సేవలపై వ్యవస్థీకృత శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణతో వారు సర్టిఫైడ్ నైపుణ్యాలు సాధించి విడుదల అనంతరం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోగలరని వివరించారు. ప్రస్తుతం అనుభవజ్ఞులైన ఆయుర్వేద వైద్యులు, శిక్షణ పొందిన థెరపిస్టులు, సిబ్బందితో కేంద్రం పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. అదేవిధంగా ప్రారంభించిన కోల్డ్ ప్రెస్ ఆయిల్ యూనిట్లో సంప్రదాయ పద్ధతిలో రసాయనాలు లేకుండా నూనెల తయారీ జరుగుతుందని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, రసాయన ప్రక్రియలు లేకుండా తయారు చేయడం వల్ల పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన కొవ్వు ఆమ్లాలు నిల్వ ఉంటాయని పేర్కొన్నారు.ప్రస్తుత ఆరోగ్య చైతన్య యుగంలో కోల్డ్ ప్రెస్ నూనెలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ యూనిట్ కీలకంగా మారనుంది. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు జీర్ణక్రియ మెరుగుపరచి సమగ్ర ఆరోగ్యానికి తోడ్పడతాయని తెలిపారు.ఈ యూనిట్ ద్వారా ఖైదీలకు నూనెల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పరిశుభ్రత నిర్వహణ, నాణ్యత నియంత్రణ తదితర అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. దీని ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.ఈ రెండు కార్యక్రమాల ప్రారంభంతో జైలు శాఖలో సంస్కరణలు, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, స్వయం సమృద్ధి, అర్థవంతమైన పునరావాసంపై ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు స్పష్టమవుతోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఐజీ హైదరాబాద్ రేంజ్ డా. డి. శ్రీనివాస్, డీఐజీ వరంగల్ రేంజ్ ఎం. సంపత్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎస్.ఎం. ఖాలిద్ అక్తర్, పీఏసీ చెర్లపల్లి సూపరింటెండెంట్ డి. భారత్, సీపీ చెర్లపల్లి సూపరింటెండెంట్ జి. ప్రమోద్, ఆయుర్వేద వైద్యులు డా. వై.బి. రమేష్, డా. ఎం. గౌతమ్, డీఎస్ జైల్స్ డి. కాలిదాస్, డీఎస్ జైల్స్ కె. శ్రీమన్ రెడ్డి తదితర

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం ఫిబ్రవరి 26, 2026

# పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికినతెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారి సమక్షంలో బుధవారం బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరం కాంతా రావు గారి ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువతతో పాటు వివిధ పార్టీల కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బిజెపి రథసారధి ఎన్. రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కూకట్‌పల్లి ఇన్‌చార్జ్ మాధవరాం కాంతా రావు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుందే, బిజెపి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్, పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి కిషోర్ గారు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.ముఖ్యంగా పార్టీలో చేరిన వారిలో, బీఆర్ఎస్ నుంచి గతంలో కార్పొరేటర్‌గా పోటీ చేసిన లంకల రమేశ్ రెడ్డి, విజేశ్వర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు శివశశీకర్, వేణుగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నరేష్ కుమార్ గారితో పాటు న్యాయవాది శివకుమార్ గారు, వారి బృందం ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు
హైదరాబాద్ ఫిబ్రవరి 25 పెద్దఎత్తున భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నాను. వివిధ పార్టీల నుంచి, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో బిజెపిలో చేరడం.. పార్టీపై మరింత పెరుగుతున్న ప్రజా విశ్వాసానికి నిదర్శనం.అని చెప్పారు ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో జరుగుతున్న



సుపరిపాలనను చూసి, దేశం కోసం, ధర్మం కోసం, మన సంస్కృతి,ఐక్యత,అఖండత కోసం బిజెపి మాత్రమే భారతదేశాన్ని రక్షించగలదనే నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నార ని అన్నారు అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే... »AI Impact Summit 2026' వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమం ఢిల్లీలో జరుగుతున్న సమయంలో, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి అర్ధనగ్నంగా నిరసన తెలపడం అత్యంత సిగ్గుమాలిన చర్య. ఇది దేశ ప్రతిష్ఠను ప్రపంచం ముందు దిగజార్చే పని.అని అది దేశానికి గర్వకారణమైన ఒక ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ ఈవెంట్. అయితే ఆ ఏఐ సమ్మిట్‌ను కాంగ్రెస్ పార్టీకి ూాఎబంవ ×అ౦ఙఖ, ూాస్తుఅఅర్ ×అ౦ఙఖ, ూాత్అ-×అ౦ఙఖ కార్యక్రమంగా మార్చుకుంద ని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన ఆ నిరసన యాదృచ్ఛికం కాదు. అది పూర్తిగా రాహుల్ గాంధీ చేయించిన సిగ్గుమాలిన చర్య. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇండీ అలయెన్స్ కూటమి భాగస్వామ్య పార్టీలు సైతం బహిరంగంగానే వ్యతిరేకించాయ ని అన్నారు రాజకీయంగా విభేదాలు ఉండవచ్చు. కానీ దేశ గౌరవాన్ని దెబ్బతీసేలా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అవమానించేలా ప్రవర్తించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇప్పటికైనా రాహుల్ గాంధీ దేశ యువతకు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాల ని డిమాండ్ చేశారు కుహనా లౌకికవాదులు, కుహనా మేధావులు.. అంటే అర్బన్ నక్సల్స్.. దేశ వ్యతిరేక శక్తులుగా మారి, విద్యార్థులను దేశానికి వ్యతిరేకంగా పనిచేసేలా తయారు చేస్తున్నారు. విశ్వవిద్యాలయాలను రాజకీయ అడ్డాలుగా మార్చుతున్నార ని 'ఆపరేషన్ కగార్' తో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నక్సలైట్లు లొంగిపోతున్నారు. తెలంగాణలో కూడా టాప్ మోస్ట్ మావోయిస్టు నేతలు సరెండర్ అయ్యారు. ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు లభిస్తున్న స్పష్టమైన ఫలితం. గత 45 ఏండ్లుగా మావోయిస్టులు ప్రజలకు చేసింది హింస మాత్రమే. పోలీస్ ఇన్ఫార్మర్ల పేరుతో నిరపరాధ ప్రజలను హత్య చేయడం, బిజెపి నాయకులపై దాడులు చేయడం తప్ప వారు ప్రజల కోసం చేసింది ఏమీ లేదు. వారి ఉద్యమం భూస్వాములను కాపాడడానికే పరిమితమైంది తప్ప, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కాద ని భారత ప్రభుత్వం 2026 మార్చి 31లోపు దేశాన్ని నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తం చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న ఆపరేషన్ కగార్ వంటి చర్యలతో సత్ఫలితాలు ఇస్తున్నాయ ని వివరించారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తుపాకులు వదిలి లొంగిపోతున్నార ని జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'ప్రహార్' పేరిట దేశంలో తొలి సమగ్ర ఉగ్రవాద నిరోధక విధానాన్ని తీసుకొచ్చింది. ఉగ్రవాద హింసను నిరోధించేందుకు, దేశీయ-విదేశీ ముప్పులను ఎదుర్కొనేందుకు ఇది కీలక అడుగ ని కమ్యూనిజం ప్రపంచవ్యాప్తంగా అంతమవుతోంది. చైనా లాంటి దేశాల్లోనే దాని ప్రభావం తగ్గిపోతోంది. రష్యా చీలిపోయింది. ఈ వాస్తవాన్ని అర్బన్ నక్సల్స్ గుర్తించాల న్నారు విశ్వవిద్యాలయాల్లో పిల్లలకు చదువు చెప్పాలి గానీ, దేశద్రోహులుగా తయారుచేయకూడద ని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేయొద్దని హెచ్చరిస్తున్నాన ని తెలంగాణను కూడా మావోయిస్ట్ ముక్త్ గా చేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోంద ని అన్నారు

# వృద్ధ దంపతుల ఇంట్లో బంగారు నగలు దొంగిలించిన పనిమనిషి అరెస్ట్.. 95.4 గ్రాముల బంగారం స్వాధీనం

హైదరాబాద్, ఫిబ్రవరి 25, భారతీయ వెలుగు

వృద్ధ దంపతులకు కేర్ టేకర్‌గా ఉంటూ, వారి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని భారీ చోరీకి పాల్పడిన మహిళను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి నుంచి సుమారు రూ. 3,88,000/- విలువైన 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
ఫిర్యాదుదారుడి వివరాలు: హబ్సిగూడ, గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ పి.ఎల్.కె.ఎమ్. రావు (79). వయసు పైబడిన కారణం చేత వీరు తమను చూసుకోవడానికి ఒక సహాయకురాలిని నియమించుకున్నారు.
నిందితురాలి వివరాలు: అల్లం తేజస్వి (43), భర్త సుదర్శన్, నివాసం: మార్రెడ్డి నగర్, ఆల్మాస్ గూడ, బడంగ్ పేట (సొంత గ్రామం: నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, కొండనాగుల).
కేసు నేపథ్యం మరియు నిందితురాలి నేర చరిత్ర: నిందితురాలు గతంలో కిరాణా షాపు నిర్వహించి నష్టపోవడంతో భారీగా అప్పులపాలైంది. ఆర్థిక



ఇబ్బందుల నుండి గట్టెక్కడానికి దొంగతనం చేయాలని నిర్ణయించుకుంది. జూన్ 2025లో సునీత అనే మహిళ ద్వారా హబ్సిగూడలోని డాక్టర్ రావు ఇంట్లో నెలకు రూ. 18,000/- జీతానికి కేర్‌టేకర్‌గా చేరింది. దంపతుల నమ్మకాన్ని సంపాదించిన ఆమె, అక్టోబర్ 2025 నుండి ఫిబ్రవరి 23, 2026 మధ్య కాలంలో ఇల్లు మరియు బెడ్‌రూమ్ శుభ్రం చేసే నెపంతో అలమరలో ఉన్న బంగారు గొలుసులు, గాజులు, ఉంగరాలు మరియు చంద్రహారాన్ని విడతల వారీగా దొంగిలించింది.
ఫిబ్రవరి 25న ఉదయం 07:30 గంటల సమయంలో హబ్సిగూడ బస్ స్టాప్ వద్ద నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె నేరాన్ని అంగీకరించడంతో, దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.
స్వాధీనం చేసుకున్న సొత్తు: 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు (విలువ రూ. 3,80,000/-) మరియు రూ. 8,000/- నగదు. (మొత్తం రికవరీ చేయడం జరిగింది).
సికింద్రాబాద్ జోన్ డీసీపీ శ్రీమతి రక్షిత కె మూర్తి, ఐపీఎస్, ఓయూ డివిజన్ ఏసీపీ శ్రీ జి. జగన్ గారి మార్గదర్శకత్వంలో, ఓయూ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. మహేష్ పర్యవేక్షణలో ఎస్.ఐ పి. కరుణాకర్ మరియు క్రైమ్ టీం (హెచ్.సి సత్యనారాయణ, విజయ్ కుమార్, వెంకటేష్, మహిళా కానిస్టేబుళ్లు ప్రియాంక, చెరుపల్లి ప్రియాంక) ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించారు. నిందితురాలిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

# చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలాన్ని మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలాన్ని మరో రెండేళ్లపాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..లి
ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను కాసేపటిక్రితం విడుదల చేశారు...
రెండేళ్ల క్రితం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి పదవీకాలం ఈనెల 24న ముగిసింది..
ఈ నేపథ్యంలో కొత్త చైర్మన్ పై అనేక ఊహాగానాలు వెలువడినప్పటికీ చివరికి శ్రీనివాస్ రెడ్డినే కొనసాగించడంపై ప్రభుత్వం మొగ్గు చూపింది..!
ఉత్తర్వులు జారీ.

# బిజెపి మైనార్టీ మోర్చా నేతల ఆధ్వర్యంలో మేయర్ కోలగని శ్రీనివాస్ కు ఘన సన్మానం

కరీంనగర్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు

బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ నేతలు బుధవారం రోజున కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ప్ర ప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ బల్దియా ను బిజెపి కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని , మేయర్ గా , కోలగని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కోలగని శ్రీనివాస్ ను వారంతా మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా నేతలు పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన



సదుపాయాలు కల్పించాలని మేయర్ ను కోరారు.ముఖ్యంగా మస్జిద్ పరిసర ప్రాంతాలు మరియు మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ , మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సమీ పరవేజ్ రాష్ట్ర నాయకులు ఎండి తాజ్,ఎండి బషీరుద్దీన్, జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్ షాదాబ్ , ఎండి అఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి- 25: భారతీయ వెలుగు

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.
బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై ఇ.వై టీం నిశాంత్, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో డీసీపీ రాంరెడ్డి ,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,డి. పి.ఓ. వీర బుచయ్య,గోదావరిఖని ఏ.సి. పి.రమేష్,ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లీడ్ బ్యాంకు మేనేజర్ కు సన్మానం



కరీంనగర్ ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు

ఈనెల 28న లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట సీతా రామాంజనేయులు ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఖణజజదీలో సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ అందించిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లను సమన్వయ పరచడంలో ఆయన కృషిని అభినందించారు. జిల్లాలో రుణాల పంపిణీ వార్షిక ప్రణాళిక రూపొందించడం, రుణ పంపిణీ పర్యవేక్షణలో ఉత్తమ సేవలు అందించారని అన్నారు. బ్యాంకింగ్ సేవలలో ఖాతాదారులకు ఎదురైన సమస్యలను పరిష్కరించడంలో, వివిధ ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వివిధ బ్యాంకింగ్ రంగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది..

- పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ గా నుగ్గిళ్ల మల్లయ్య బాధ్యతలు స్వీకరణ..
- వార్డుల్లో తిరగండి సమస్యలు తీర్చండి, ఫీల్డ్ లో ఉంటేనే వ్యవస్థ బాగుపడుతుంది..
- ప్రతీ కౌన్సిలర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలి..
- పట్టణ ప్రగతికి కలిసి కట్టుగా పని చేయాలి..
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ఫిబ్రవరి 25 భారతీయ వెలుగు

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గారి సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ గా నూగిళ్ళ మల్లయ్య పదవి బాధ్యతలను స్వీకరించారు.



తదుపరి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు
ముందుగా ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు..
అనంతరం పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన 36వ వార్డు కౌన్సిలర్ ముస్కాన్ నాజ్ నయ్యర్ గారిని ఎమ్మెల్యే విజయరమణ రావు శాలువాతో సన్మానించారు.

